



# విశ్వం వాయిస్

అవినీతిపై - అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 67 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 30 నవంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


# అలెర్ట్... అలెర్ట్....!

# స్క్రబ్ టైఫస్...






- రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న స్క్రబ్ టైఫస్ కేసులు
- నల్లిలాంటి కీటకం కుట్టడం వల్ల బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వ్యాపిస్తుందంటున్న వైద్యులు
- అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 379 కేసులు

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రాణాంతక స్క్రబ్ టైఫస్ వ్యాధి విజంభిస్తోంది. ఇది పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గత కొన్ని రోజులుగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ఆసుపత్రుల్లో ఈ కేసులు విపరీతంగా నమోదవుతున్నాయి. స్క్రబ్ టైఫస్ అనేది ఓరియంటియా సుట్సుగముషి అనే బ్యాక్టీరియాతో కలిగే వ్యాధి. చిగ్గర్ లేదా లార్వల్ మైట్ అనే చిన్న పురుగులు కుడితే వచ్చే జ్వరమిది. దీని భారినపడిన వారిలో తీవ్రజ్వరం, చలి, విపరీతమైన తలనొప్పి, దగ్గు జలుబు, ఒళ్ళు నొప్పులు, కండరాల నొప్పి, శరీరంపై దురద, ఎర్రని మచ్చలు, కళ్ల మంట, కోమా వంటి లక్షణాలు కనిపిస్తాయి. సకాలంలో రోగ నిర్ధారణ, యాంటీబయాటిక్ చికిత్స ప్రాణాంతక సమస్యలను నివారించడానికి చాలా ముఖ్యం. మనదేశంలో ఇటీవలకాలంలో విస్తరిస్తున్న జ్వరాల్లో 'స్క్రబ్ టైఫస్' ఒకటి. అయితే ఇది కొత్త వ్యాధేం కాదు. పాతదే. డెంగ్యూ జ్వరాన్ని పోలివుంటుంది. అయితే డెంగీ వైరస్ దోమల ద్వారా వ్యాప్తిస్తే ఈ జబ్బును కలుగజేసే రికెట్సియా (అంతర కణ బ్యాక్టీరియా) నల్లి లార్వాతో మనుషుల్లో చేరుతుంది. డెంగీ జ్వరానికి చికిత్స అవసరం లేని సందర్భాలు ఎక్కువ. అదే 'స్క్రబ్ టైఫస్' జ్వరాల్లో మాత్రం పదిమందిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మందిని ఇబ్బంది పెట్టొచ్చు. అందువల్ల ముందుగా గుర్తించి చికిత్సలు తీసుకోవటం చాలా ముఖ్యం. డాక్టరు సూచనలు పాటించి వైద్య సేవలు పొందించే ఉపశమనం పొందే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం వాతావరణంలో మార్పులు, విపరీతమైన చలిగాలులు ఉండటం వల్ల రాష్ట్రంలో ఈ వ్యాధి బాగా విస్తరిస్తున్నట్లుగా సమాచారం. ప్రజలు అధైర్యపడకుండా ధైర్యంగా ఉంటే వ్యాధి నుంచి సులభంగా బయటపడొచ్చు. పీడితులకు సకాలంలో చికిత్స అందిస్తే మరణాల రేటు ఐదు శాతం లోపు ఉంటుంది. సకాలంలో చికిత్స అందకపోతే రోగి కోమాలోకి వెళ్లే ప్రమాదముంది. పరిస్థితి తీవ్రతను బట్టి మరణాల రేటు 30 శాతం వరకు నమోదు కావొచ్చు. అనుమానిత కేసులు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా రావడంతో నమూనాల సేకరణకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేస్తే ఫలితం ఉంటుంది. స్క్రబ్ టైఫస్ కీటకాల తాకిడి ఆగస్టు నుంచి ఫిబ్రవరి మధ్య ఎక్కువగా ఉంటుంది. ఈ కాలంలో ఇన్ఫెక్షన్లు సోకే అవకాశం ఉన్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలి. మనుషుల నుంచి మనుషులకు ఈ ఇన్‌ఫెక్షన్ సోకకపోయినా, కీటకం కాటుకు గురైన వ్యక్తి అస్వస్థతకు గురవుతారు. అందుకే తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి.

**అవగాహన ముఖ్యం :** స్క్రబ్ టైఫస్ అనేది ఓరియెంటియా సుత్సుగాముషి అనే గ్రామ్-నెగటివ్ బాక్టీరియాతో వస్తుంది. ఇది కణాల లోపల జీవించే బాక్టీరియా. ఈ బాక్టీరియా సోకిన లార్వా ట్రోంబికులిడ్ నల్లి లార్వా (చిగ్గర్స్) ద్వారా వ్యాపిస్తుంది. ఈ నల్లులు సాధారణంగా పొదలు, పంటపొలాల్లోని మొక్కల మధ్య ఎక్కువగా కనిపిస్తాయి. ట్రోంబిక్యులిడ్ వ్యాప్తి చేసే చిన్న సాలీడు జాతికి చెందిన నల్లులు కుడితే వాటి లార్వా మనుషుల్లో వ్యాప్తి చెందుతుంది. కరోనా వంటి విపత్కర పరిస్థితులను సైతం ఎదుర్కొన్నాం. ఇది చాలా చిన్నదే. స్క్రబ్ టైఫస్ అనేది ఒక రకమైన జ్వరం. ది నల్లి (మైట్) కరిచినప్పుడు వస్తుంది. లక్షణాలు ఒక్కొక్కరిలో ఒక్కోలా ఉంటాయి. ఈ వ్యాధి సాధారణంగా అటవీ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో పొలాలున్న చోట్ల నివశించే వారిలో కొంతమేరకు కనపడుతుంది. శరీరంపై నల్లి కుట్టినప్పుడు ఆ భాగంపై ఏర్పడే నల్లని మచ్చతో పుండును 'ఎస్కార్' అంటారు. ఇది పెరిగి నొప్పులు ఏర్పడి

మిగతా 2లో

రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధికి

## ప్రత్యేక జోన్ల ఏర్పాటు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం చంద్రబాబు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 3 ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని రైతులంతా ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. ఈమేరకు సీఎం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి

మిగతా 2లో

వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి

## 400 కేవీ లైన్లు

### కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**తుళ్లూరు, నవంబర్ 29 (చంద్రసేన) :** రాజధాని రైతుల సమస్యల పరిష్కా రంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం ముగిసింది. అమరావతి సీఆర్‌డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్‌డీఏ అధికారులు హాజరయ్యారు. జరీబు-మెట్ట భూములు, గ్రామ కంఠాలు, అసైన్డ్ లంక భూముల అంశంపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 38 వేల మందికి ఇంతకుముందు హెల్త్ కార్డులు ఇచ్చామని, 10 వేల మంది ఇప్పటికే లబ్ధి పొందారని మంత్రి పెమ్మసాని తెలిపారు. గ్రామాల్లో తిరిగి ఒక నెల లోగా పింఛన్లు, హెల్త్ కార్డుల సమ స్యలు పరిష్కరిస్తామని చెప్పారు. 400 కేవీ, 200 కేవీ లైన్ల ఏర్పాటుకు టెం డర్లు పిలిచామన్నారు. 400 కేవీ లైన్లు

మిగతా 2లో

దిత్వా తుఫాను నేపథ్యంలో

## హోం మంత్రి అనిత సమీక్ష



**అమరావతి,విశ్వం వాయిస్ న్యూస్ :** నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం సమీక్ష నిర్వహించారు. తుఫాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలన్నారు. రేపు, ఎల్లుండి ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉందని హోంమంత్రికి అధికారులు వివరించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లతో అనిత ఫోన్లో మాట్లాడారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను

మిగతా 2లో

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా 'సర్గమ్ 2025'

### నేవీ డే సన్నాహక కార్యక్రమాల్లో అలరించిన నేవీ బ్యాండ్



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** డిసెంబర్ 4వ తేదీన జరగబోయే నేవీ డే ఉత్సవాలకు ముందస్తుగా తూర్పు ప్రాంత నావికాదళ కమాండ్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన సర్గం 2025 - ఇండియన్ నేవల్ సింఫనిక్ ఆర్కెస్ట్రా కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శనివారం సాయంత్రం సముద్రిక ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్‌కి విశాఖపట్నం విమానాశ్రయంలో నేవల్ ఆఫీసర్లు రజనీష్ శర్మ, కిషోర్, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, వంశీ కృష్ణ యాదవ్, సుందరపు విజయ్ కుమార్, పంచకర్ల రమేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా ఈస్టర్న్ నావల్ కమాండ్ లోని శౌర్య అతిథి గృహం చేరుకున్నారు. ఉప ముఖ్యమంత్రివర్యులతో విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సమావేశమయ్యారు. అనంతరం పవన్ కళ్యాణ్ సముద్రిక చేరుకున్నారు. చీఫ్ అడ్మిరల్ సంజయ్ భల్లా, ఆయన సతీమణి ప్రియా భల్లా స్వాగతం పలికారు.

**అలరించిన నేవీ బ్యాండ్**

సర్గం 2025లో భాగంగా తూర్పు ప్రాంత నావికాదళ సింఫనీక్ బ్యాండ్ లయబద్దంగా చేసిన సంగీత విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మ్యూజిక్ కంపోజర్, ఈస్టన్ నావెల్ కమాండ్ బ్యాండ్ డైరెక్టర్ సతీష్ ఛాంపియన్, ఈస్టన్ నావెల్ బ్యాండ్

మిగతా 2లో

శ్రీలంకలో చిక్కుకుపోయిన

## తెలుగు పర్యాటకులు..

### స్పందించిన మంత్రి లోకేశ్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** దిత్వా తుపాను కారణంగా శ్రీలంకలో చిక్కుకుపోయిన తెలుగు పర్యాటకులను స్వదేశానికి రప్పించేందుకు మంత్రి లోకేశ్ చర్యలు తీసుకున్నారు. కొలంబో, చెన్నై అధికారులతో తక్షణమే సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిక్కుకున్న ప్రయాణికులకు అవసరమైన సాయాన్ని అందించాలన్నారు. తెనాలి, హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖ ప్రాంతాలకు చెందిన 25 మంది తెలుగు పర్యాటకులు ఏడు రోజుల పర్యటన నిమిత్తం శ్రీలంకకు వెళ్లారు. తుపాను కారణంగా అక్కడే చిక్కుకుపోయారు. తమను భారత్‌కు తీసుకురావాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. విమానాలూ రద్దయ్యాయని వారి దృష్టికి తీసుకెళ్లారు. శ్రీలంకలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న

మిగతా 2లో

## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఐదుగురి మృతి



**ఎమ్మిగనూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కోటేకల్ వద్ద రెండు కార్లు ఢీకొనడంతో ఐదుగురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆదోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులను కర్ణాటకలోని కోలార్ జిల్లా చిక్కహెూసహళ్లి చెందిన వెంకటేశ్ (76), మీనాక్షి (32), సతీశ్ (34), బనిత్ (5), రుత్విక్ (4)గా గుర్తించారు. చిక్కహెూసహళి చెందిన ఏడుగురు.. కారులో మంత్రాలయం వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు.

### సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

రోడ్డు ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి వైద్య సాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు ఘటనాస్థలికి వెళ్లారు. ప్రమాద స్థలిని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా పరిశీలించారు. మృతుల వివరాలను తెలుసుకున్నారు.

## తితిదే కల్తీ నెయ్యి కేసు..

### మరో 11 మందిని నిందితులుగా చేర్చిన సిట్





**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019-2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది. గతంలో జీఎంలుగా పని చేసిన

మిగతా 2లో

# అలెర్ట్ అలెర్ట్...! స్క్రబ్ టైఫస్..

(మొదటిపేజీ తరువాయి)

జ్వరం, తలనొప్పి, కండరాలపై దద్దుర్లు, వాపు వంటివి కనిపిస్తాయి. వారం, పది రోజుల తర్వాత జ్వరం, వణుకు, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు, జీర్ణ సంబంధిత సమస్యల రూపంలో ఇన్ఫెక్షన్ లక్షణాలు బయటపడతాయి. చాలామంది దీనిని సాధారణ జ్వరంగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. నల్లి కరిచిన తర్వాత, లక్షణాలు కనిపించడానికి ముందు 6 నుంచి 21 రోజుల వరకు ఇంక్యుబేషన్ కాలం ఉంటుంది. (సగటున 10 నుంచి 12 రోజులు) ఈ సమయంలో, బాక్టీరియా శరీరంలో వృద్ధి చెంది అనారోగ్యానికి గురౌతారు.రాష్ట్రంలో చిత్తూరు జిల్లాలో అత్యధికంగా 379 కేసులు నమోదు కాగా, కాకినాడ (141), విశాఖపట్నం (123), వైఎస్ ఆర్ 94, కర్నూలు 42, నెల్లూరు 86, తిరుపతి 68, అనకాపల్లి 41, విజయనగరం 59, శ్రీకాకుళం 34, అన్నమయ్య 32, గుంటూరు 31, నంద్యాల 30 జిల్లాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. దాదాపు అన్ని జిల్లాల్లోనూ కేసులు వెలుగుచూశాయి. సాధారణ యాంటీబయాటిక్స్‌తోనే ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని, అయితే అవగాహన లేకపోవడమే సమస్యకు కారణమని వైద్యులు చెబుతున్నారు. జ్వరం తగ్గకుండా ఉండి, శరీరంపై నల్లటి మచ్చలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి 'ఎలీసా' పరీక్ష చేయించుకోవాలని సూచిస్తున్నారు.

**అప్రమత్తం కావాలి :** తడి నేలలు, పొదలు, తోటలు, పొలాలు, పశువుల పాకలు, వ్యర్థాలు పోగుచేసే ప్రాంతాల్లో పనిచేసే వ్యక్తులు అప్రమత్తంగా ఉండాలి. పూర్తి చేతులున్న చొక్కా, ఫ్యాంట్లు, కాళ్లకు సాక్సులు, బూట్లు ధరించాలి. ఇళ్లల్లో పాత మంచాలు, పరుపులు, దిండ్లలోకి ఈ కీటకాలు చొరబడే అవకాశం ఉన్నందున వాటిని మార్చాలి. లేదంటే శుభ్రం చేశాకే వాడాలి. పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపే ప్రమాదం ఉన్నందున, కాళ్లు, చేతులు కప్పి ఉంచేలా దుస్తులు ధరించేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరుబయట ఆటలాడే సమయంలోనూ అప్రమత్తంగా ఉండాలి.

ఎస్కార్, గజ్జల్లో, చంకల్లో, మెడమీద బిళ్లలు కట్టడం (లింఫాడెనోపతి) వంటి లక్షణాలతో ఈ వ్యాధిని నిర్ధారణచేయొచ్చు.

**ఎస్కార్ :** ఇది నల్లి కరిచిన ప్రదేశంలో ఏర్పడే కర్లి పొలుసుల గాయం. ఇది సాధారణంగా నొప్పిలేకుండా ఉంటుంది. లోపలున్న బ్యాక్టీరియా ప్రవేశించిన ప్రదేశాన్ని గుర్తించేదే 'ఎస్కార్'. వణుకుతో కూడిన అధిక జ్వరం ఉంటుంది.

**లింఫాడెనోపతి :** ఎస్కార్ ప్రదేశానికి దగ్గరగా ఉన్న కణుపులు ఉబ్బడం సాధారణం.

**ఇతర ముఖ్యలక్షణాలు**

- తరచుగానూ, ఎక్కువరోజులపాటు జ్వరంగా ఉండటం. బాధించేలా -కండరాల నొప్పులు. మెడపై భాగాల్లోనూ, శరీర అవవయాలపై -మచ్చలతో కూడిన దద్దుర్లు. పొడి దగ్గు, కొన్నిసార్లు న్యుమోనియగా మారుతుంది.
- వికారం, వాంతులు, కడుపు నొప్పి
- మానసిక గందరగోళం
- ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు, మెదడుపై ప్రభావం

డిస్సెమినేటెడ్ ఇంట్రా వాస్కులార్ కోయాగ్యులేషన్ (రక్తం చిన్న గడ్డలు ఏర్పడి రక్తస్రావం, అవయవ వైఫల్యం)

**చికిత్సలు**

సరైన సమయంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే ఇబ్బంది ఉండదు. లేకపోతే తీవ్ర శ్వాసకోశ సమస్యలు, మెదడువాపు, మూత్రపిండాల వైఫల్యం వంటి ప్రాణాంతక పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉంది. రక్త, ఇతర వైద్యపరీక్షలు నిర్వహించటం ద్వారా వ్యాధిని గుర్తించొచ్చు. సాధారణ యాంటీబయాటిక్స్‌తోనే ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయొచ్చు.

- సీరోలాజికల్ పరీక్షలు (ఐఎఫ్ఎ ఇమ్యూనోఫ్లోరెసెన్స్ అసరు) లేదా ఎలీసా వంటి పరీక్షలు నిర్ధారణకు ఉపయోగపడతాయి.

**ఎస్కార్‌ను గుర్తించటం :** నల్లి కరిచిన చర్మాన్ని పూర్తిగా పరిశీలిస్తారు.

**పిసిఆర్ :** పాలిమరేస్ చైన్ రియాక్షన్ అనేది రక్తం లేదా కణజాల నమూనాల్లో రోగనిర్ధారణను తెలుపుతుంది. వెయిల్-ఫెలిక్స్ పరీక్ష అనేది పాతది. తక్కువ నిర్దిష్టమైనది. అందుకు ఆధునిక పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలి. యాంటీబయాటిక్స్ ద్వారా కోర్సు ప్రకారం చికిత్సలు చేయాల్సివుంటుంది. రోగులు సాధారణంగా 24 నుండి 48 గంటల్లోపు ఉపశమనం పొందుతారు.

# రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షపాతి

## రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులుమంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అని, మచిలీపట్నం నియోజకవర్గంలో సామాన్య ప్రజల వైద్య ఖర్చులకోసం పెద్ద ఎత్తున సీఎం ఆర్ ఎఫ్ కింద 5 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం మంత్రివర్యులు మచిలీపట్నం నగరంలోని బృందావన్ థియేటర్ వద్దగల తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్- ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం 26 మంది పేద ప్రజలకు 15.63 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలో కవర్ కానటువంటి వైద్య ఖర్చులకు సంబంధించి పెద్ద ఎత్తున సామాన్య ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి( సీఎంఆర్ఎఫ్) ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో ఇప్పటివరకు 455 మంది లబ్ధిదారులకు 5 కోట్ల రూపాయల మేరకు ఇప్పటివరకు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఈ ఒక్కరోజే 26 మందికి లబ్ధిదారులకు 15.63 లక్షల రూపాయలు సీఎంఆర్ చెక్కులను బ్యాంకు చెక్కులను అందజేశామన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్, రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ లంకె నారాయణ ప్రసాద్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, అర్బన్ బ్యాంకు చైర్మన్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు అనిత, సమత కీర్తి, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు సోడిశెట్టి బాలాజీ, వెంకటస్వామి, ఇలియాస్ భాష, సుబ్రహ్మణ్యం, తదితర అనధికారులు పాల్గొన్నారు.

### ఐబొమ్మ.. బప్పం..

# అసలు కథ చెప్పిన ఇమంది రవి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఐబొమ్మ పూర్తిపేరు 'ఇంటర్నెట్ బొమ్మ' అని ఈ కేసులో అరెస్టయిన ఇమంది రవి వెల్లడించాడు. విశాఖలో సినిమాను బొమ్మగా పిలిచేవాళ్లమని చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలని అనుకున్నట్లు తెలిపాడు. డొమైన్‌లో సాంకేతిక సమస్యతో 'ఎల్' అక్షరం తీసి బప్పంగా మార్చినట్లు వెల్లడించాడు. నేటితో నిందితుడి రెండో విడత కస్టడీ పూర్తయ్యింది. ఇందులో భాగంగా పోలీసులు అతడిని 3 రోజులపాటు ప్రశ్నించి.. కీలక సమాచారం సేకరించారు. పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాల్నీ టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవేనని చెప్పాడు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపర్చారు.

# ఏపీ సీఎస్ విజయానంద్ పదవీకాలం పొడిగిస్తూ ఉత్తర్వులు




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పదవీకాలం పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజయానంద్ ఈ నెలాఖరున పదవీ విరమణ చేయాల్సి ఉండగా.. ఆయన పదవీకాలాన్ని మరో 3 నెలలు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ నేపథ్యంలో కేంద్రం ఇవాళ ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం ఆదేశాల మేరకు వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతారు. ఆ తర్వాత జలవనరుల శాఖ, సీఎంవో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌కు సీఎస్‌గా అవకాశం కల్పించనుంది. 2026 మే నెలాఖరు వరకూ సాయిప్రసాద్‌కు సర్వీసు ఉంది. ఆ తర్వాత కూడా కొన్నాళ్ల పాటు సీఎస్‌గా ఆయన్ను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# వైసీపీ 'వ్యతిరేకత' పదిలం ..!



సాధారణంగా ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి సానుభూతి పెరగాలి. ప్రజల్లో చర్చకు కూడా రావాలి. కానీ, అదేంటో వైసీపీకి మాత్రం ఇంకా వ్యతిరేకత అలానే ఉంది. మరింత పెరుగుతోందన్న చర్చ కూడా సాగుతోంది. గత ఎన్నికల తర్వాత ఇప్పటికి 17 మాసాలు పూర్తయ్యాయి. ఈ 17 మాసాల్లో పార్టీ పుంజుకోవడం ఎలా ఉ న్నా.. వ్యతిరేకతను తగ్గించుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. కానీ, ఈ దిశగా వైసీపీ ప్రయత్నం చేయలేదు. ఫలితంగా వ్యతిరేకత పదిలంగానే ఉందని అంటున్నారు పరిశీలకులు.

ప్రధానంగా మూడు కారణాలు వైసీపీ వ్యతిరేకతను శాసిస్తున్నాయన్న వాదనను పరిశీలకులు చెబుతున్నారు.

1) కార్యకర్తల వ్యవహార శైలి: ఏ పార్టీలో అయినా.. కార్యకర్తల దూకుడు ఎక్కువగానే ఉంటుంది. కొన్ని కొన్ని సార్లు కార్యకర్తల కారణంగా.. ఇబ్బందులు వస్తాయి. వాటిని నియంత్రించే బాధ్యత పార్టీ నాయకుల పైన అధిష్టానం పెద్దలపైనే ఉంటుంది. కానీ..వైసీపీలో ఆ తరహా పరిస్థితి కనిపించడం లేదు. దీనివల్లే.. జగన్ ఎక్కడికి వెళ్లినా.. రప్పా-రప్పా పోస్టర్లు కనిపిస్తున్నాయి. ఇది మైనస్‌గా మారుతోంది.

2) జగన్ వ్యవహారం: జగన్ వ్యవహార శైలిలోపెద్దగా మార్పు కనిపించడం లేదు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత.. పార్టీ పరంగా మార్పులు-చేర్పుల దిశగా అడుగులు వేయాల్సి ఉంటుంది. కానీ, ఇదేమీ జగన్‌లో కనిపించడం లేదని పార్టీ నాయకులే చెబుతున్నారు. ముఖ్యంగా ఆయన స్క్రిప్టులు చదువుతూ కూడా తడబడుతుం డడం, పెద్దగా యాక్టివ్‌గా ఉండకపోవడం వంటివి కూడా పార్టీని వ్యతిరేకత దిశలోనే నడిపిస్తున్నాయని పరిశీలకులు చెబుతున్నారు.

3) సానుభూతి: ఇక, ప్రజల్లో పెద్దగా పార్టీ విషయంలో సానుభూతి కనిపించడంలేదు. ఒక పార్టీ ఓడినా.. లేక 11 స్థానాలకు పరిమితమైనా.. వెంటనే ప్రజల్లో సానుభూతి వస్తుంది. ఈ విషయంలోనూ వైసీపీ వెనుకబడే ఉంది. మరోవైపు మధ్యతరగతి వర్గంలో ఆనాటి వ్యతిరేకత.. వైసీపీ విషయంలో వేసుకున్న స్థిరమైన అం చనాలు వంటివి పదిలంగానే ఉన్నాయి. దీనివల్ల ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా..వైసీపీకి ఆశించిన మేరకు ఫలితం అయ్యేదక్కే అవకాశం లేదని అంటున్నారు పరిశీలకులు.

# రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక జోన్ల ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులంతా అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కిందకు రావాలని, జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. "క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాం. ఈ అంశంపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసు కుంటుంది. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం. రాజధాని రైతుల నుంచి ఎవరైనా సిబ్బంది డబ్బులడిగితే తీవ్ర పరిణామాలుంటాయి. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించాలి. ఈ విషయంలో తొలుత కొంత గ్యాప్ ఉంది. నాతో సమావేశమైన అనంతరం రైతులకు అన్నింటిపైనా స్పష్టత వచ్చింది. రాజధాని రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలను వారికి వివరించా. అమరావతి ఓ మున్సిపాలిటీగా మిగిలిపోకూడదు. ఇది మహానగరంగా మారితే వచ్చే ఫలితాలను రైతులు అర్థం చేసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోంది. రాజధాని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్. రాజధాని పరిసర ప్రాంతాల్లో లేఅవుట్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి 400 కేవీ లైన్లు

(మొదటిపేజీ తరువాయి)



వచ్చే ఏడాది అక్టోబర్ 8 నాటికి పూర్తవుతాయన్నారు. "ప్లాట్లకు సంబం ధించి వీధి పోటు సమస్యపై రైతులు ఇబ్బంది పడుతున్నారు. అలా లేకుండా చూడాలని సమావేశంలో నిర్ణయించాం. భూ సమీకరణకు రాని గ్రామాల్లో సేక రణ దిశగా ముందుకెళ్తున్నాం. కోర్టులో కేసులు వేసిన వారితో మంత్రి నారాయణ మాట్లాడారు. కొందరు రైతులు కేసులు వెనక్కి తీసుకున్నారు. ప్లాట్ల కేటాయింపు విషయంలో కొందరికి సమస్యలు వచ్చాయి. కేసులు పరిష్కారమయ్యే వరకు రైతులు ఓపిక పట్టాలి. రైతుల హెల్త్ కార్డుల్లో మార్పులు, చేర్పులు అవకాశం కల్పిస్తాం. నెల రోజుల్లో హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరిం చాలని నిర్ణయించాం. వెంకటపాలెం లో హైటెన్షన్ లైన్ల భూ సేకరణ సమస్య ఉంది. పూలింగ్ కంటే ముందే తీసు కున్న భూమిని ఇప్పుడు పూలింగ్‌లో కలపాలని రైతులు కోరుతున్నారు. దీనిపై సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నాం. గ్రామ కంతాలు, జరీబు భూముల సమస్యపై క్షేత్ర స్థాయిలో సర్వే చేస్తాం. నిబంధనలు ఉల్లంఘించి గ్రామకంతాలు పొందిన వారి నుంచి భూములు వెనక్కి తీసుకుంటాం. కలెక్టర్, ఉన్నతాధికారులు దీనిపై కార్యాచరణ రూపొందించారు. లంక భూములు, అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాంశ" అని పెమ్మసాని తెలిపారు. రాజధానిలో రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. సమస్యలు తమ దృష్టికి రాగానే అధికారులకు ఆదేశాలిస్తున్నట్లు చెప్పారు. గ్రామకంతాల్లో అన్యాయం జరిగినట్లు కొందరు చెబుతున్నారని.. ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అసైన్డ్ భూములపై అధ్యయనానికి రెవెన్యూ మంత్రి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసినట్లు చెప్పిన ఆయన.. తాను కూడా అందులో సభ్యుడిగా ఉన్నట్లు తెలిపారు. రాజధాని గ్రామాల్లో రోడ్ల కోసం ఇళ్లు, స్థలాలు తొలగిస్తే యజమానులకు సీఆర్‌డీఏ తరఫున టీడీఆర్ బాండ్లు జారీ చేస్తామన్నారు.

# హోం మంత్రి అనిత సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)

సమాచారాన్ని ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలని ఆదేశించారు. విపత్తుల సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రందించాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు.అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. విరిగిన చెట్లు తొలగించడం , విద్యుత్తు అంతరాయం జరిగితే పునరుద్ధరణ పనులు వెంటనే జరిగేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని హోంమంత్రి సూచనలు చేశారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు, హోర్డింగ్స్ వద్ద ఉండవద్దని ప్రజలు హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా 'సర్గమ్ 2025'



(మొదటిపేజీ తరువాయి)

డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ లు లయబద్ధంగా సంగీతానికి దర్శకత్వం వహించగా, దేశభక్తి గీతాలు, హిందీ పాటలతో పాటు ఎన్విరాన్మెంట్ సంబంధిత అంశాలపై కూడా ఈస్ట్రన్ నేవీ బ్యాండ్ చేసిన సంగీతం అందరిని ఆకట్టుకుంది. సుమారు గంటకు పైగా చేసిన ఈ సంగీత విన్యాసాలు అందరిని సమ్మోహితం చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా లయన్ కింగ్ మ్యూజిక్ మెమొంటోను శరత్ కుమార్ సింగ్ బాబుకి అందజేశారు. తూర్పు ప్రాంత నావికాదళ కమాండ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా చేతుల మీదుగా ముఖ్యఅతిథి పవన్ కళ్యాణ్ టోకెన్ ఆఫ్ రెమెంబెన్స్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ పాల్గొన్నారు.

# తెలుగు పర్యాటకులు..

(మొదటిపేజీ తరువాయి)

తెలుగు ప్రజల విజ్ఞప్తిపై మంత్రి లోకేశ్ స్పందించారు. త్వరితగతిన భారత్‌కు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈమేరకు తన కార్యాలయానికి ఆదేశాలు జారీ చేశారు.

# తితిదే కల్తీ నెయ్యి కేసు..

(మొదటిపేజీ తరువాయి)

జగదీశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి ఇందులో ఉన్నారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు పేర్కొన్న నిందితుల సంఖ్య 35కి చేరింది. వారిలో 10 మందిని అరెస్టు చేశారు.

### ప్రభుత్వ స్కూల్ గేట్‌కు

# తాళం వేసిన విద్యార్థి తండ్రి..

- విచిత్రమైన కారణం, అంతా అవాక్కు..
- కాకినాడ ఉప్పాడ స్కూల్ గేటుకు తాళం
- కుమారుడ్ని కొట్టారని గేటుకు తాళం
- పోలీసుల చొరవతో తాళం తీసిన వ్యక్తి



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడలో ఓ తండ్రి తన కొడుకును కొట్టారని కోపంతో స్కూల్ గేటుకు తాళం వేశాడు. దీంతో 500 మంది విద్యార్థులు, టీచర్లు లోపలే ఉండిపోయారు. పోలీసులు రంగంలోకి దిగి తాళం తీయించి, అతన్ని స్టేషన్‌కు తరలించారు. టీచర్లు పట్టించుకోలేదని తండ్రి వాపోయినా, తమకు అసలు ఫిర్యాదు రాలేదని వారు తెలిపారు. మరోవైపు జిల్లాలో ప్రభుత్వ స్కూల్ టీచర్లకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఓ వ్యక్తి ప్రభుత్వ స్కూల్ గేటుకు తాళం వేశాడు. తన కుమారుడ్ని మరో విద్యార్థి కొట్టాడనే కోపంతో ఇలా చేశాడు. వెంటనే టీచర్లు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వాళ్లు రంగంలోకి దిగి అతడ్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాకినాడ జిల్లా ఉప్పాడ పంచాయతీ అనంతలక్ష్మి కాలనీకి చెందిన బాషా కుమారుడు స్థానిక జడ్పీ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. అదే పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థి తన కుమారుడిని కొట్టాడని బాషాకు తెలిసింది. వెంటనే బాషా మధ్యాహ్నం 2.30 గంటలకు ఇంటి నుంచి తాళం తెచ్చి పాఠశాల ప్రధాన గేటుకు వేశాడు. బాషా గేటుకు తాళం వేయడంతో.. దాదాపు 500 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల లోపలే ఉండిపోయారు. ఉపాధ్యాయులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, తాళం వేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. సుమారు 15 నిమిషాల తర్వాత గేటుకు వేసిన తాళాలను తీయించి, ఆ వ్యక్తిని పోలీస్ స్టేషన్‌కు తరలించి హెచ్చరించారు. తన కుమారుడిని కొట్టిన విషయం గురించి ఉపాధ్యాయులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని, అందుకే తాను ఇలా చేశానని బాషా తెలిపాడు. అయితే, తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. మరోవైపు విద్యా బోధన, ఇతర పనుల్లో బిజీగా ఉండే టీచర్లకు క్రీడా పోటీలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉపాధ్యాయులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ వంటి గేమ్స్ నిర్వహిస్తున్నారు. ఈనెల 29, 30 తేదీల్లో అన్ని మండల కేంద్రాల్లో పోటీలు నిర్వహించి ప్రతిభచూపిన వారితో మండల జట్టును ఎంపికచేస్తారు. ఆ తర్వాత డిసెంబర్ 13, 14 తేదీల్లో వీరు డివిజన్ స్థాయిలోజరిగే పోటీల్లో పాల్గొంటారు. డిసెంబరు 20, 21, 22 తేదీల్లో జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు హాజరవుతారు. జనవరి 2, 3, 4 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో విజేత జట్టు పాల్గొంటుంది. ఈ క్రీడల నిర్వహణకు నిర్వహణకు రూ.8.10 లక్షలు మంజూరు చేశారు.

# ఏపీలో ఈ 'గ్యాప్' ఇంతేనా...!



రాష్ట్రంలో ప్రతిపక్షం ఉండి ఉంటే.. మనం చెప్పుకొనేందుకు మరింత ఎక్కువగా అవకాశం ఉండేది. కానీ.. ప్రజలే ప్రతిపక్షం లేకుండా చేశారు. ఏపీ రాజకీయాల్లో నెలకొన్న ప్రతిపక్షం గ్యాప్ ఇంతేనా? దీనిని ఫుల్ ఫిల్ చేసేందుకు ఏ పార్టీ కూడా ముందుకు రావడం లేదా? వచ్చినా .. ప్రజలు పట్టించుకోవడం లేదా? అనేది ప్రశ్న. ఎందుకంటే.. అన్ని రాష్ట్రా ల్లోనూ.. ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయి. ప్రజలకు చేరువగా ఉంటున్నాయి. కానీ.. ఏపీ విషయానికి వస్తే మా త్రం ప్రతిపక్షం వైసీపీ ఉన్నా.. వివిధ కారణాలతో ఆ పార్టీ ప్రజలకు పెద్దగా కనెక్ట్ కావడం లేదు. దీంతో గ్యాప్ పెరిగింది. అయితే.. ఎవరికేంటి బాధ? అంటున్నారా? ఇక్కడే ఉంది అసలు విషయం. రాష్ట్రంలో ప్రతిపక్షం ఉండి ఉంటే.. మనం చెప్పుకొనేందుకు మరింత ఎక్కువగా అవకాశం ఉండేది. కానీ.. ప్రజలే ప్రతిపక్షం లేకుండా చేశారు. సో.. మనమే ఇప్పుడు ఆ పాత్ర కూడా పోషించాలి. అని ఇటీవల చంద్రబాబు స్వయంగా వ్యాఖ్యానించారు. అంటే.. ఆయన ఉద్దేశంలో ప్రతిపక్షం ఉండాలన్న ప్రజాస్వా మ్య స్ఫూర్తి స్పష్టంగా కనిపించింది. ఇది కేవలం ప్రభుత్వానికి మాత్రమే చంద్రబాబు అన్వయించలేదు. పార్టీకి కూడా అన్వయించారు. నేతలను సైతం హెచ్చరించారు. "ప్రశ్నించేవారు లేరని .. మీ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తే.. కుదరదు!. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. నాకు కూడా అన్నీతెలుసు." అంటూ చంద్రబాబు పార్టీ నాయకులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అంటే .. పార్టీ నాయకుల వ్యవహారాన్ని కూడా ఆయన ప్రతిపక్షాలతో లింకు పెట్టారు. ఇది మంచి పరిణామమే.. అయితే.. రాష్ట్రంలో 11 స్థానాలకే పరిమితమైన వైసీపీ తన పాత్రను పూర్తిగా పోషించేందుకు విముఖత వ్యక్తం చేస్తోంది. ఇక, కాంగ్రెస్ పార్టీ ఎక్కడుందో కూడా అర్థం కాని పరిస్థితిలో ఉంది. కమ్యూనిస్టులు ఉన్నా.. వారి వాదన వారిదే తప్ప.. ఆశించిన మేరకు ప్రజల మధ్యకు అయితే రావడం లేదు. ఇది రాజకీయంగా ప్రజలకు ప్రతిపక్షాన్ని దూరం చేసిందన్న వాదన ఉంది. అయితే.. ఈ విషయా న్ని పసిగట్టిన ప్రభుత్వం పేపర్లు సహా మీడియాలో వస్తున్న ప్రజల సమస్యలను.. ప్రభుత్వ నిర్ణయాలపై వస్తున్న వివాదాలను.. సమస్యలను ప్రత్యేకంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తోంది. సో.. మొత్తంగా ఏపీలో అయితే.. ప్రతిపక్షం లేదన్న గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది. మరి ఇది ఇంతేనా? వైసీపీ పుంజుకుంటుందా? అనేది చూడాలి.

### పిన్నెల్లి సోదరులకు

# సుప్రీం షాక్...



పల్నాడు ప్రాంతంలో సంచలనం సృష్టించిన జంటహత్యల కేసులో నిందితులుగా ఉన్న వైఎస్సార్ సీపీ నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అతని సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలకు శుక్రవారం సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. పల్నాడు ప్రాంతంలో సంచలనం సృష్టించిన జంటహత్యల కేసులో నిందితులుగా ఉన్న వైఎస్సార్ సీపీ నేత ,మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అతని సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలకు శుక్రవారం సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసు నేపథ్యంలో వీరిద్దరు దాఖలు చేసుకున్న రెండు పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసింది. అంతే కాకుండా ఇంతకు ముందు మంజూరైన మధ్యంతర బెయిల్ ను రద్దుచేస్తూ... జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలు ఆదేశాలు జారీ చేశారు. ఈ జంటహత్యకు సంబంధించి పిన్నెల్లి సోదరులు సాక్షులను బెదిరించారని, సాక్ష్యాలను చెరిపివేసే ప్రయత్నం చేశారని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు. కేసుకు సంబంధించి వాదనలు విన్న ధర్మాసనం నిందితుల్ని అరెస్టు చేయవచ్చని, దీనికి ఎలాంటి అనుమతులు అవసరం లేదని స్పష్టీకరించింది. సెక్షన్ 161 కింద నమోదు చేసిన డాక్యుమెంట్లు నిందితుల చేతికి ఎలా వచ్చాయని ధర్మాసనం ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నిందితుల తరఫు న్యాయవాదులు లొంగిపోవడానికి 2 వారాల సమయం అడిగినా...ముందస్తు బెయిల్ విషయంగా సమయం ఇవ్వలేమని ధర్మాసనం తెలిపింది. ఫ్యాక్షన్ గొడవలకు పెట్టింది పేరైన పల్నాడు ప్రాంతంలో పిన్నెల్లి సోదరులు బలమైన రాజకీయశక్తులుగా ఉన్నారు. పల్నాడు ప్రాంతంలో గత ప్రభుత్వం హయాంలో వీరిది తిరుగులేని ఆధిపత్యం. ఈ ఏడాది మే24న పల్నాడు ప్రాంతంలో జంటహత్య జరిగింది. గుండ్లపాడుకు చెందిన జవిశెట్టి వెంకటేశ్వర్లు, అలియాస్ మొద్దయ్య, అతని సోదరుడు జవిశెట్టి కోటేశ్వరరావు తెలంగాణలోని హుజూరునగర్ జిల్లాలో ఒక పెళ్ళికి హాజరై తిరిగి గ్రామానికి వెళుతుండగా..సాయంత్రం 5 గంటల సమయంలో వెల్దుర్తి మండలం బొదిలవీరు వద్ద వారు వెళుతున్న బైక్ ను స్కార్పియో ఢీ కొట్టింది. మొద్దయ్య అక్కడికక్కడే మరణించగా, కొనఊపిరితో ఉన్న కోటేశ్వరరావును నిందితులు రాయితో కొట్టి చంపి, స్కార్పియో కారు వదలి పారిపోయారు. టీడీపీకి చెందిన వీరిద్దరి మరణంపై అనుమానాలున్నట్లు స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డితోపాటు మరికొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. ఏ3గా తోట గురవయ్య, ఎ4గా నాగరాజ్, ఏ5గా తోట వెంకటేశ్వర్లున్నారు. ఏ6గా మాచర్ల వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పేర్లను చేర్చారు. కాగా అరెస్టు నుంచి తప్పించుకోడానికి పిన్నెల్లి బ్రదర్స్ ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా సుప్రీం కోర్టు కొట్టివేసింది. పిన్నెల్లి సోదరులు గత వైఎస్సార్ సీపీ హయాంలో పల్నాడు ప్రాంతంలో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ప్రభుత్వ వ్యతిరేకత విపరీతంగా ఉండటంతో మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఓటమి పాలయ్యారు. ఆ ఎన్నికల సమయంలో రామకృష్ణారెడ్డి సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పోలింగ్ బూత్ లలో హల్ చల్ సృష్టించారు. తాజాగా సుప్రీం కోర్టు తీర్పు పిన్నెల్లి సోదరులు షాక్‌కు గురయ్యారు.

### కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం

# కూటమి ప్రభుత్వం ఆలోచన

- సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల అందజేసిన ఆదిరెడ్డి శ్రీనివాసు
- మొత్తం 341మందికి రూ 3,27,84,177 సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులిచ్చాం..
- మీడియా సమావేశంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వ్యాఖ్యలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కష్టాల్లో ఉన్నవాళ్ళ విలువ తెలుసుకుని వాళ్ళను ఆదుకోవడం, విలువలతో కూడిన రాజకీయాలు చేయడం అనేది కూటమి ప్రభుత్వ ఆలోచన అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)స్పష్టం చేసారు. గత వైసిపి ప్రభుత్వానికి ప్రజల ఇబ్బందులు, సమస్యలు ఏమాత్రం పట్టలేదని ఆయన విమర్శించారు. అసలు ఆదిశగా ఆలోచన కూడా చేయలేదన్నారు. స్థానిక తిలక్ రోడ్డు రెడ్డీస్ కన్వెన్షన్ హాల్ లో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ కొత్తగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద 32మందికి చెక్కులు, రెండు ఎల్‌ఓఃలు కలిపి రూ 25,37,483 మంజూరు అయ్యాయని అన్నారు. వాటిని లబ్ధిదారులకు అందజేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు సిటీ నియోజక వర్గంలో మొత్తం 341మందికి రూ 3,27,84,177 సీఎం ఆర్ ఎఫ్ చెక్కులిచ్చామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. చరిత్రలో అత్యధిక సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు ఇచ్చిన ఘనత తమదన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దే చర్యలు ప్రారంభమయ్యా యని, అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ల సమక్షంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీ అద్భుతంగా ఉందని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఎమ్మెల్యేల కంటే విద్యార్థులు బాగా మాట్లాడారని, అలాగే ప్రతిపక్షం ఎలా ఉండాలో, ఎలా మాట్లాడాలో కూడా విద్యార్థులు చెప్పారని ఆయన అన్నారు. ప్రతిపక్ష హోదా అనేది ప్రజలు ఇవ్వాలే తప్ప అడిగితె రాదని అన్నారు. ఇక ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావుతో విద్యార్థులకు నిర్వహించిన విలువల విద్యా సదస్సులో చాల మంచి విషయాలు బోధించారని, విద్యార్థులు కూడా ప్రశ్నలు వేసి సందేహాలు నివృత్తి చేసుకున్న తీరు బాగుందని ఆయన అన్నారు. ప్రజల్లో కూడా ఇలాంటి కార్యక్రమాల పట్ల ఆనందం వ్యక్తం అయిందని, కూటమి ప్రభుత్వ పనితీరుకి నిదర్శనమని ఆయన అన్నారు. జగన్ ఏ సమస్యపై పోరాడుతున్నాడో అర్థం కావడం లేదని, అందుకే ఆయన వస్తుంటే మీమర్స్ కి పండగలా ఉందని ఎమ్మెల్యే వాసు ఎద్దేవా చేసారు. జగన్ ఎక్కడికి వెళ్లినా, చివరకు కోర్టుకి వెళుతున్నా సరే, కార్యకర్తలను రండి, రండి అంటూ ఫోన్ల మీద ఫోన్లు చేసి రప్పించుకుంటున్నారని ఆయన విమర్శించారు. చిన్నపిల్లలు స్కూలుకి వెళ్లకుండా ఉండడానికి రకరకాల కారణాలు సాకుగా చూపిస్తారని, అలాగే కోర్టుకి వెళ్లకుండా ఉండడానికి జగన్ రకరకాల ఎత్తుగడలు వేస్తున్నారని, ఎమ్మెల్యే వాసు వ్యాఖ్యానించారు. కోర్టులో ఫోటోలు ఎలా వస్తున్నాయని వైసిపి వాళ్ళు అడుగుతున్నారని, అయితే



చంద్రబాబుని అన్యాయంగా అరెస్టు చేయడమే కాకుండా జైలులో అడుగుపెడుతున్నపుడు ఫోటో ఎలా బయటకు వచ్చిందని ఆయన నిలదీశారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ రాకుండా చేసారని, పరిశ్రమలు పెట్టాలని వచ్చినవారు భయపడి వెళ్లిపోయేలా చేసారని ఎమ్మెల్యే వాసు అన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా మార్పు రాలేదన్నారు. ఇంకా జగన్ భ్రమల్లో ఉన్నారని, ఆయనను అనుసరించే భరత్ లాంటి శిష్యులు కూడా మళ్ళీ ఎన్నికలు పెడితే నెగ్గేస్తామనే భ్రమల్లో ఉన్నారని ఆయన అన్నారు. ఎకనామిక్ ఏక్టివిటీ జరిగితే పరిశ్రమలు వచ్చి, ఉద్యోగావకాశాలు వస్తాయని, తద్వారా రాబడి పెరుగుతుందని, కూటమి ప్రభుత్వం పెట్టుబడులు తీసుకొస్తోందని ఆయన అన్నారు. అందులో భాగంగా రూ 100కోట్ల విమాన శిక్షణ కేంద్రం తాను తీసుకొస్తున్నానని, ఇది ప్రయివేటు వ్యక్తులు స్థాపించే సంస్థ కనుక మరింత విస్తృతం అవుతుందని అన్నారు. తాము పనిచేసుకుంటూ పోతున్నామని, అయితే ఫేక్ వీడియోలు, అసత్య ప్రచారాలతో ఏదో చేయాలనీ వైసిపి వాళ్ళు చూస్తున్నారని, వాళ్ళు ఎన్నిచేసినా , ఏం చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎమ్మెల్యే వాసు అన్నారు. రాజమహేంద్రవరం ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఒక అధికారిణికి బంగారం బిస్కెట్లు పంపిన వ్యవహారానికి సంబంధించిన ఆధారాలు కూడా సమయం వచ్చినపుడు బయట పెడతామని ఆయన అన్నారు. మాట్లాడితే ఈవీఎం ఎమ్మెల్యే అంటున్నారని, మరి జగన్ ఈవీఎంతో కాకుండా బ్యాలెట్ తో నెగ్గాడా అని భరత్ ని ప్రశ్నించారు. ఈవీఎంల గురించి ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీని విమర్శిస్తూ ప్రెస్ మీట్ పెట్టగలవా అని ఆయన సవాల్ చేసారు. మీడియా సమావేశంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు కాశీ నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, వై శ్రీను, వర్రే శ్రీనివాసరావు, ఉప్పులూరి జానకి రామయ్య, బుడ్డిగ రవి, కంటిపూడి శ్రీనివాస్, కొయ్యల రమణ, కొల్లి బుజ్జి, కడలి రామకృష్ణ, బుడ్డిగ గోపాలకృష్ణ, కరగాని వేణు, కంటిపూడి రాజేంద్రప్రసాద్, తురకల నిర్మల, అగురు ధన్ రాజ్, మొకమాటి సత్యనారాయణ, కడియాల వీరభద్రరావు, కోసూరి చండీప్రియ,కానేటి ప్రభుదాస్,కానేటి కృపామణి,బర్ల గిరిజ, చింతా జోగినాయుడు, శ్యామ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# రెండేళ్లపాటు జనంలోనే జగన్.. 2.0 పాదయాత్ర @ 5,000 కి.మీ.!



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మరోసారి చారిత్రక పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. 2019 ఎన్నికలకు ముందు దాదాపు 3,650 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి 151 సీట్లతో అధికారాన్ని చేపట్టిన జగన్.. మళ్లీ అధికారంలోకి రావాలంటే పాదయాత్ర ఒక్కటే మార్గంగా భావిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో పాదయాత్ర చేసిన ప్రతి నాయకుడు తదుపరి ఎన్నికల్లో గెలుస్తున్నారనే సెంటిమెంటు కూడా జగన్‌ను రెండోసారి పాదయాత్ర చేసేలా ఉసిగొల్పుతోందని అంటున్నారు. ఈ సారి దాదాపు 5,000 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేయాలని భావిస్తున్న జగన్.. ఇప్పటి నుంచి అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టిపెట్టారని అంటున్నారు. 2029 ఎన్నికల వరకు జనంలోనే ఉండాలని భావిస్తున్న మాజీ సీఎం జగన్.. ప్రజలకు చేరువ అవ్వాలనే ఏకైక లక్ష్యంతో 5,000 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేయాలని డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. వైసీపీ అధికార ప్రతినిధి వెంకటరెడ్డి చెప్పిన సమాచారం ప్రకారం ఎన్నికలకు రెండేళ్ల ముందు ఈ పాదయాత్ర ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర మాత్రమే అయింది. మరో ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర ప్రారంభించి ఎన్నికల నోటిఫికేషన్ వరకు జనంలోనే ఉండాలని వైసీపీ అధ్యక్షుడు జగన్ నిర్ణయించారని అంటున్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజలతో దూరం పెరిగిందనే విమర్శలు ఎక్కువగా ఎదుర్కొన్నారని అంటున్నారు. ఆయనను కలిసేందుకు ఎవరికీ అనుమతి ఉండేది కాదని, ఎమ్మెల్యేలు, ఎంపీలకు కూడా తగిన సమయం ఇచ్చేవారు కాదన్న ఆరోపణలు విస్తృతంగా ప్రచారం జరిగాయి. అప్పటి ప్రతిపక్షం కూడా ఇదే అంశాన్ని ఎక్కువగా ప్రచారం చేసింది. ఉదయం 9 గంటల తర్వాత తాడేపల్లిలోని తన నివాసం నుంచి పక్కనే ఉండే సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చి.. సాయంత్రం 5 గంటలకు మళ్లీ వెళ్లిపోయేవారని... ఉదయం, సాయంత్రం వేళల్లో ఎవరినీ కలిసేవారు కాదని జగనుపై విమర్శలు అప్పట్లో వినిపించాయి. ఈ కారణంతోనే ప్రజలతో సంబంధాలు దెబ్బతిని గత ఎన్నికల్లో అత్యంత ఘోర ఓటమిని మూటగట్టుకున్నారని విశ్లేషణలు వ్యక్తమయ్యాయి. అయితే ఈ చెడ్డపేరును దూరం చేసుకోవాలన్న ఆలోచనతో ఉన్న జగన్.. తానెప్పుడూ జనం మనిషినే అని నిరూపించుకోవాలని భావిస్తున్నారని అంటున్నారు. అందుకే 2.0 పాదయాత్రను భారీగా చేపట్టాలని నిర్ణయించారని చెబుతున్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా.. ప్రతి మండలం టచ్ చేసేలా మొత్తం 175 నియోజకవర్గాలు కవర్ చేసేలా పాదయాత్రను డిజైన్ చేయాలని జగన్ పార్టీ నేతలను ఆదేశించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి మానసికంగా, శారీరంగా సిద్ధమవడానికి జగన్ కూడా ప్రయత్నాలు ప్రారంభించారని అంటున్నారు. ఏపీలో ఇప్పటివరకు ఐదుగురు నేతలు పాదయాత్రలు చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముందుగా ఈ రాజకీయ యాత్రను చేసి సక్సెస్ అయ్యారు. ఆయన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు, జగన్ సోదరి షర్మిల 2014 ఎన్నికలకు ముందు పాదయాత్రలు చేశారు. వైఎస్ కేవలం 1600 కిలోమీటర్లు నడిస్తే.. చంద్రబాబు 2800 కిలోమీటర్లు నడిచారు. ఇక షర్మిల 3 వేల కిలోమీటర్ల మైలురాయిని స్థాపించారు. అయితే షర్మిల పాదయాత్ర వల్ల వైసీపీకి విజయం దక్కకపోగా, ఆ తర్వాత ఆమె పార్టీకి దూరమయ్యారు. ఇక 2019 ఎన్నికలకు ముందు జగన్ చేసిన ప్రజా సంకల్ప యాత్ర ద్వారా 3650 కిలోమీటర్లు పర్యటించారు. ఏపీ చరిత్రలో ఇప్పటివరకు ఇదే అత్యధిక దూరం సాగిన పాదయాత్రగా రికార్డు నెలకొల్పారు. ఇక గత ఎన్నికల్లో టీడీపీ యువనేత నారా లోకేశం చేపట్టిన యువగళం పాదయాత్ర కూడా 3200 కిలోమీటర్ల మేర సాగింది. సుమారు 4 వేల కిలోమీటర్లు ప్రయాణించాలని లోకేశ్ అనుకున్నా సాధ్యపడలేదు. ఇక జగన్ ఇప్పుడు 5 వేల కిలోమీటర్లను టార్గెట్ పెట్టుకోవడమే ఉత్కంఠ రేపుతోంది.

# ఏపీ గురించి మోడీ మన్ కీ బాత్ ఇదేనట



దేశానికి ప్రధానిగా నరేంద్ర మోడీ ఉన్నారు. ఆయన ఇరవై ఎనిమిది రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు అధి నాయకుడు. అందరికీ పెద్దన్న. ఎవరికి ఏ కష్టం వచ్చినా చూడాల్సిన బాధ్యత కేంద్రానికి ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అందరి పట్ల వివక్ష లేకుండా చూడాల్సి ఉంటుంది. అదే సమయంలో ఇబ్బందులలో ఉన్న రాష్ట్రాల పట్ల కొంత సానుకూలత చూపించాల్సి ఉంటుంది. మరి కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీకి ఏపీ పట్ల ఉన్న అభిప్రాయం ఏమిటి ఆయన మనసులో మాటలు ఏమిటి అన్నది ఆయన కేబినెట్ లో కీలక మంత్రిగా ఉన్న నిర్మలా సీతారామన్ చెప్పారు.

**ఏపీ అంటే ఓకే :**

ప్రధాని నరేంద్ర మోడీ పెద్ద మనసుతో ఏపీ పట్ల ఎంతో అభిమానం చూపిస్తున్నారు అని నిర్మలమ్మ చెప్పారు. ఆయన ఏపీకి సంబంధించిన ఏ విషయం చెప్పినా వెంటనే ఆమోదం తెలియచేస్తారు అని ఆమె చెప్పుకొచ్చారు. ఏపీ అన్ని విధాలుగా బాగా ఉండాలన్నదే ప్రధాని ఆలోచన అని ఆమె చెప్పారు. రాజధాని ఒక యజ్ఞం : అమరావతి రాజధాని నిర్మాణం ఒక యజ్ఞం లాంటిది అని కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పడం విశేషం. దేశంలో కొత్తగా రాజధాని నిర్మించడం అన్నది సామాన్య విషయం కాదని అన్నారు. అయితే ఏపీ రాజధాని అనే బృహత్కార్యానికి మోడీ అండ పూర్తిగా ఉండడం వల్ల రాజధాని కల తొందరలో సాకారం అవుతుందని అన్నారు.

**విభజన గాయాలు :**

ఏపీకి విభజన గాయాలు ఉన్నయని ఆంధ్రప్రదేశ్‌కు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోనని ప్రధాని అంటూంటారు అని నిర్మలమ్మ చెప్పారు. అలాంటి ఏపీఎకి భరోసా ఇవ్వాల్సి ఉందని ఆయన గట్టి నిర్ణయం తీసుకున్నారని ఆమె తెలిపారు. ఏపీ ప్రస్తావన వస్తే చాలు ఏ పథకానికి కార్యక్రమానికి అయినా ఆమోదం తెలపాలని మోడీ చూస్తారు అని నిర్మలమ్మ చెప్పడం విశేషం. ఇక రాజధాని ప్రాంతంలో అన్నీ ఒకే చోట ఏర్పాటు చేయడం ఏకంగా పదిహేను బ్యాంకులు, బీమా సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించడం ద్వారా అమరావతికి ఆర్థిక నిబ్బరం కలుగుతుందని ఆమె వెల్లడించారు. భవిష్యత్తు అమరావతిదే అన్నారు. మరో ఏణ్ణర్థం కాలంలోనే అమరావతి భవిష్యత్తు తరాలకు అద్భుత నగరంగా రాజధానిగా తయారవుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పడం విశేషం.

**ఉదారంగా నిధులు :** ఇదిలా ఉంటే కేంద్రం ఏపీ పట్ల మరింతగా ప్రేమను చూపాలని అంతా కోరుతున్నారు. ఉదారంగా నిధులు ఇవ్వడమే కాకుండా రాజధాని విషయంలో రుణాలను తగ్గించి ప్రత్యేక గ్రాంట్ల ద్వారా కేంద్రమే సహకారం అందిస్తే రాజధాని మీద భారాలు పడవని అంటున్నారు. కేంద్రం చేస్తున్న ఈ సహకారం సాయం బాగానే ఉన్నా ఇంకా ఏపీకి చేయాల్సి ఉందన్నది సర్వత్రా వినిపిస్తున్న మాటగా ఉంది.

# దిత్వా తుఫాన్ ఎఫెక్ట్.... ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్



కానీ ఇపుడు దిత్వా దూసుకుని వస్తోంది దీని ప్రభావం ఎక్కువగా రాయలసీమ దక్షిణ కోస్తా జిల్లాల మీద ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. వరస తుఫాన్లతో ఏపీ అల్లాడుతోంది. గత నెల మొంథా తుఫాన్ ఏపీని వణికించింది. ఇక ఈ మధ్యలోనే సెన్యార్ తుఫాన్ విరుచుకుపడుతుంది అనుకున్నారు. కానీ ఆ ముప్పు తప్పిపోయింది. కానీ ఇపుడు దిత్వా దూసుకుని వస్తోంది దీని ప్రభావం ఎక్కువగా రాయలసీమ దక్షిణ కోస్తా జిల్లాల మీద ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో రాష్ట్రమంతటా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నయని అంటున్నారు.

**నెమ్మదిగానే :**

ప్రస్తుతానికి అయితే దిత్వా తుఫాన్ నెమ్మదిగానే కదులుతోంది. ఇది నైరుతి బంగాళాఖాతం ఆనుకుని ఉన్న శ్రీలంక తీరానికి సమీపంలో కేంద్రీకృతం అయి ఉంది. ఇక శ్రీలంకలోని ట్రింకోమలీకి అలాగే పుదుచ్చేరి, చెన్నైకి మధ్యన కేంద్రీకృతం అయిాన్ దిత్వా రానున్న రెండు రోజులలో తన ధాటిని చూపిస్తుంది అని అంటున్నారు.

అతి భారీ వర్షాలు : దిత్వా తుఫాన్ ఎఫెక్ట్ ఎక్కువగా రాయలసీమ జిల్లాలోనే ఉండబోతోంది అని అంటున్నారు. అక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంటే చాలా చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని అంటున్నారు. ఇక కోస్తా జిల్లాలలో అయితే ఒక మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు మెండుగా ఉన్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. శని ఆది వారాలల్లో రాష్ట్రాంలో దిత్వా ఎఫెక్ట్ అయ్యే జిల్లాలతో పాటు మిగిలిన జిల్లాలు కూడా అలెర్ట్ గా ఉండాలని రాష్ట్ర విపత్తుల ప్రతిస్పందన సంస్థ తెలియచేస్తోంది. మత్స్యకారులు అయితే డిసెంబర్ 2వ తేదీ వరకూ వేటకు వెళ్ళరాదని సూచిస్తోంది. అలాగే రైతులు పంట నష్టం సంభవించకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతోంది.

**ఫుల్ అలెర్ట్‌తోనే :**

దిత్వా తుఫాన్ ఎఫెక్ట్ అయ్యే ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని వాతావాణ అధికారులు చెబుతున్నారు. దాంతో అక్కడ రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఇక ఈ నెల 30న తెల్లవారుజామున దిత్వా తుఫాన్ నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దాంతో ఎఫెక్టెడ్ జిల్లాలలో ఏకంగా 20 సెంటీమీటర్లకు పైగా భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరిస్తున్నారు. అదే విధంగా బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, ఎన్టీఆర్, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు.

# పవన్ కల్యాణ్ పర్యటనలో అపరిచితుడు.. వైసీపీ ఘాటు రిప్లై



ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజోలు నియోజకవర్గ పర్యటనలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచరించడంపై వివాదం పెద్దది అవుతోంది. వైసీపీ కార్యకర్త అనుమానాస్పద కదలికలపై జనసేన పార్టీ కార్యకర్తలతోపాటు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఈ విషయంపై వైసీపీ స్పందన ఆసక్తికరంగా మారింది. పవన్ పర్యటన ఫ్లాప్ కావడం వల్లే ఇలాంటి డ్రామాలు ఆడుతున్నారని వైసీపీ ఘాటు వ్యాఖ్యలు చేసింది. అనుమానాస్పద కదలికలపై శుక్రవారం జనసేన ఫిర్యాదు చేయగా, అనుమానితుడిగా చెబుతున్న వ్యక్తితో మాట్లాడించి ఆ వీడియోను సోషల్ మీడియాలో వైసీపీ అప్ లోడ్ చేసింది. ఇక ఆ వీడియోలో అనుమానితుడిగా భావిస్తున్న వ్యక్తి తాను జనసేన కార్యకర్తగా చెప్పడం గమనార్హం. పవన్ పర్యటన విఫలమైందనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు వైసీపీ ఎక్స్ లో ట్వీట్ చేసింది. “ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజోలు నియోజకవర్గ పర్యటన అట్టర్ ఫ్లాప్ కావడం, సొంత పార్టీ నేతలే తనను ప్రశ్నించడాన్ని జీర్ణించుకోలేక, టాపిక్ ను డైవర్ట్ చేయడం కోసం తన పర్యటనలో అపరిచిత వ్యక్తి అంటూ మీడియాలో హంగామా చేసి అడ్డంగా దొరికిపోయారు. తీరా చూస్తే ఆ అపరిచిత వ్యక్తి జనసైనికుడే అని తేలిపోయింది. సొంత పార్టీ కార్యకర్తలను చూసి పవన్ కళ్యాణ్ భయపడే పరిస్థితికి రావడం బాధాకరం.” అంటూ వైసీపీ ట్వీట్ చేసింది.

పవన్ పర్యటన ముగిసిన రెండు రోజుల తర్వాత ఈ వివాదం రాజకీయంగా చర్చనీయాంశమవుతోంది. టాపిక్ డైవర్షన్ కోసమే జనసేన హంగామా చేస్తోందని వైసీపీ విమర్శిస్తోంది. ఇక అనుమానాస్పదంగా తచ్చాడని వ్యక్తి విడుదల చేసిన వీడియోలో తాను ప్రస్తుతం జనసేనలోనే పనిచేస్తున్నట్లు చెప్పడం గమనార్హం. గతంలో తాను వైసీపీలోనే ఉండేవాడినని, కానీ ఇప్పుడు జనసేనలో పనిచేస్తున్నట్లు అనుమానిత కార్యకర్త ఆ వీడియోలో స్పష్టం చేశారు. అయితే సొంత కార్యకర్త పర్యటనకు వస్తే జనసేన కార్యకర్తలు ఎందుకు అంత టెన్షన్ పడతారనేది? ఆసక్తికరంగా మారింది. అనుమానితుడు పవన్ కు అత్యంత సమీపంలో తిరగడం వల్లే అందరూ ఆందోళనకు గురయ్యారని అంటున్నారు. అలా అని అతడికి రాజకీయ నేపథ్యమే తప్ప, నేరచరిత్ర ఉన్నట్లు ఎక్కడా ఎవరూ చెప్పడం లేదు. దీంతో ఉప ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ఎవరైనా తప్పుదారి పట్టించారా? అనే చర్చ కూడా జరుగుతోంది. సాధారణంగా ముఖ్యనేతల పర్యటనలో కొందరు కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శిస్తుంటారు. అదేవిధంగా రాజోలులో ఓ వ్యక్తి ఎక్కువ హడావుడి చేసి ఉంటాడని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అనుమానితుడిగా చెబుతున్న వ్యక్తి అదే నియోజకవర్గానికి చెందిన వాడు అయినప్పటికీ స్థానికులు ఎందుకు తప్పుడు సమాచారం ఇచ్చారనేది కూడా తెలుసుకోవాల్సివుంటుందని వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తానికి ఒక చిన్న అవగాహన లోపం తీవ్ర కలకలానికి కారణమైందని అంటున్నారు.



ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు

# అంబాజీపేట విద్యార్థిని



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి మీసాల మౌనిక (పదవ తరగతి ) స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్) బాస్కెట్బాల్ అండర్ 19 జట్టుకు ఎంపికైంది. విజయవాడలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన బాస్కెట్బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయింది. జనవరిలో రాజస్థాన్ బర్మర్ పట్టణంలో జరిగే బాస్కెట్బాల్ పోటీలలో పాల్గొంటుందని పీడీ కుంపట్ల ఆదిలక్ష్మి, పిఈటీ ఆకుల ఉమా మహేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారిని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడలి సాయిరాం, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బిఎస్ఎన్ఎల్ మూర్తి, పిఈటి సూర్యకుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రత్యేక అలంకరణలో శ్రీ స్వామి వారు

## అన్నదాన పథకమునకు విరాళం






**కొత్తపేట/ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆత్రేయపురం మండలం, ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి దేవస్థానం నందు ప్రత్యేక అలంకరణలో శ్రీ స్వామి వారు. హైదరాబాద్ వాస్తవ్యులు కీ.శే.చిట్టూరి బాబ్జి చౌదరి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ & గోపాల స్వామిలి వారి అన్నదాన పథకమునకు రూ.5,116/-లు విరాళంగా సమర్పించియున్నారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడమైనది అని కార్యనిర్వాహణాధికారి తెలియజేశారు.

మందపల్లి మందేశ్వర (శనీశ్వర) ఆలయానికి

# పోటెత్తిన జన సందోహం - ఆదాయ వివరాలు





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం ఆదాయం వివరములు తైలాభిషేకముల వివిధ సేవలు టికెట్ వివరాలు ముఖమండపం 27x700/- =18,900/- ఏకాదశరుద్రాభిషేకంలిలి207x 250 = 51,750/- మహాన్యాస పూర్వకతైలభిషేకం 256 x 175 = 44,800/-స్వయం హెూమం 4 x 800/- = 3200/-ఆయిల్ పోసుకొని దర్శనం169 x 80/- = 13,520/-తిలదానం = 8 x 50/- = 400/-మొత్తం =1,32,820 మరియు అన్నప్రసాదం విరాళాలుగా రూ. 23,387/- పరోక్షపూజలు ద్వారాలి =72,200 /-మొత్తం వెరసి రూ. 2,28,407/- ఆదాయం వచ్చింది.అని దారపురెడ్డి సురేష్ బాబు సహాయకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ కుటుంబసభ్యులకు పరామర్శలు

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్, తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణలు ...





**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటీవల మృతిచెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ కుటుంబ సభ్యులను శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణలు పరామర్శించారు. ప్రకాష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు , ప్రముఖ వైద్యులు బిక్కిన గోపాలకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లిమిల్లి వీర్రెడ్డి,ఏపీ ఎమ్మార్పీఎస్ ఎస్ అధ్యక్షులు బుంగ సంజయ్, 7వ వార్డు కౌన్సిలర్ సవరపు సతీష్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# పిండి సాయిబాబా 3వ వర్ధంతి సందర్బంగా ఘన నివాళులు




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేనపార్టీ అమలాపురం పట్టణ మాజీ అధ్యక్షులు దివంగత పిండి సాయిబాబా 3వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బొర్రా వెంకటేశ్వరరావు, పిండి అమరావతి,ఆశెట్టి ఆదిబాబు, గోలకోటి విజయలక్ష్మి, వాసు, మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయులు,నాయకులు నల్లా చిట్టిబాబు, గోకరకొండ లక్ష్మణరావు,పిండి కుమార్, సలాది పెదబాబు, నల్లా పరమేశ్వరరావు, వుద్దిశ పెదబాబు, లింగోలు కృష్ణ,పిండి సురేష్, పట్టణ ప్రముఖులు, నాయకులు, సాయిబాబా అభిమానులు,కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళకు వీల్ చైర్ అందజేత



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** శనివారం ఉదయం కొవ్వూరు మండలంలో ఉన్న దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ చిడిపి వారు సహాయ సహకారములతో 80శాతం నడవలేకపోతున్న రుద్ర వేణి అనే మహిళకు వీల్ చైర్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవోక్తి ఛారిటబుల్ సంస్థ చైర్మన్ ప్రత్తిపాటి నాగరాజు, సభ్యులు జోడాల వెంకట్, వీటి విల్సన్ రాజు,వైకె శ్రీనివాస్లు పాల్గొన్నారు. ప్రత్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఆపన్నులకు అవసరమైన సహాయ సహకారములు అందించడానికి దేవోక్తి ఛారిటబుల్ సంస్థ ఎప్పుడూ సన్నద్ధమేనని, ఇప్పటివరకూ 250 మందికి ఆర్టిఫిషియల్ లింబ్స్ ఉచితంగా అందించడం జరిగిందన్నారు. కృత్రిమ అవయవాలు కావలసినవారు తమ సంస్థను సంప్రదించిన వారికి 9391089381 ఉచితంగా అందించడం జరుగుతుంది.

ఎస్పీ రాహుల్ మీనా ఆధ్వర్యంలో

# నెలవారీ నేర సమీక్షా సమావేశం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ శనివారం (29.నవంబర్ 2025) జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం (మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్) నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిధిలో నమోదైన, పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష జరిగింది.

ఎస్పి దిశానిర్దేశం చేశారు:

ప్రజల ఫిర్యాదుల పరిష్కారం (పి జి ఆర్ ఎస్): పెండింగ్‌లో ఉన్న ప్రజల ఫిర్యాదుల పిటిషన్లను తక్షణమే పరిష్కరించి, బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు. తీవ్రమైన కేసుల దర్యాప్తు నమోదైన తీవ్రమైన కేసులపై దర్యాప్తు పురోగతిని సమీక్షించి, నేరస్తులకు త్వరగా శిక్ష పడేలా పటిష్టమైన ఆధారాలను సేకరించాలని సూచించారు.

**కొత్త చట్టాల అమలు:** ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) స్థానంలో వచ్చిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద నమోదైన అన్ని యు ఐ (అండర్ ఇన్వెస్టిగేటెడ్) కేసులను, ముఖ్యంగా 194 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ కేసులను వేగవంతంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. అదృశ్యమైన కేసుల పరిశోధన: అదృశ్యమైన వ్యక్తుల కేసులను అత్యంత ప్రాధాన్యతతో పరిశోధించాలని, ముఖ్యంగా గ్రేవ్ ఫోక్స్ యు ఐ కేసుల పరిష్కారానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణ:** ప్రమాదకరమైన రోడ్డు ప్రమాదాలపై ఫ్యాట్ సమగ్ర విశ్లేషణ చేసి, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు.

**లోక్ అదాలత్ లక్ష్యాలు:** రాబోయే లోక్ అదాలత్‌లలో లక్ష్యాలను చేరుకోవడానికి వీలుగా కేసుల గుర్తింపు, కౌన్సిలింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

**ఎస్పీ సందేశం:**

ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమన్నారు. “కేసుల దర్యాప్తులో జాప్యం ఉండకూడదు. ప్రత్యేకించి మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, ఛార్జిషీట్‌లను దాఖలు చేయాలి. ప్రతి అధికారి తమ పరిధిలో శాంతిభద్రతలను కాపాడటంలో రాజీ పడకూడదు,” అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఏవిఆర్‌పిబి ప్రసాద్, అమలాపురం డిఎస్పి టిఎస్ఆర్‌కె ప్రసాద్, కొత్తపేట డిఎస్పి ఎస్.మురళి కృష్ణ, రామచంద్రపురం డిఎస్పి రఘువీర్, ఏఆర్ డిఎస్పి సుబ్బరాజు, డిసిఆర్‌బి సీఐ మురళి కృష్ణ, ఎస్‌బి సీఐ పుల్లారావు, ఏఆర్ఆర్ ఐ.కోటేశ్వరరావు, జిల్లా లోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో యువత చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తారని, వారికి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. వికసిత భారత్ 2047 లక్ష్యాలతో ప్రధాని నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ముందుకు సాగుతుందని చెప్పారు.రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పన మరియు నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వబడుతుందని అన్నారు. “యువత తమ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలి. అలా చేస్తే ఎక్కడైనా రాణించగలరు” అని దిశానిర్దేశం చేశారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాభివృద్ధికి అనేక పరిశ్రమలు, సంస్థలు రాబోతున్నాయని తెలిపారు. అమరావతిలో కేంద్ర బ్యాంకులు, బీమా సంస్థల కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన జరగడం అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన యువతీ యువకులకు ఎమ్మెల్యే స్వయంగా అపాయింట్మెంట్ ఆర్డర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాస్, పాలూరి సత్యానందం, ధరణాల రామకృష్ణ, జక్కంపూడి బాలాజీ, కముజు గంగాధర్, నల్ల రమణ, కొప్పిశెట్టి ప్రసాద్, కముజు శ్రీను తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యెండూరి వారి రజస్వల వేడుకలో

# టిడిపి నాయుకులు సందడి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణం వాస్తవ్యులు యెండూరి సత్య కార్తీక్, సుధీషా దంపతుల ఏకైక కుమార్తె చి.ల.సౌ. రాఘధాత్రీషా రజస్వల వేడుకకు హాజరై చిరంజీవిని ఆశీర్వదించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు. ఈ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ శ్రీ అల్లాడ స్వామినాయుడు, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి నల్లా స్వామి, శ్రీ కళా వెంకట్రావు సోసైటీ చైర్మన్ అల్లాడ శరత్ బాబు, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ ఇంచార్జ్ చైర్మన్ జంగా అబ్బాయి వెంకన్న, శ్రీ సుబ్బాలమ్మ దేవస్థానం అభివృద్ధి చైర్మన్ పెద్దిరెడ్డి పుల్లయ్య నాయుడు, ఆర్.కె. బుజ్జి, వరదా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధులకు బండారు ఫౌండేషన్ రగ్గులు పంపిణీ..



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామం అంబేద్కర్ నగర్ లోని వృద్ధులకు రగ్గులను సామాజిక సేవా కార్యకర్త బండారు శ్రీదేవి శనివారం పంపిణీ చేశారు. శీతాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని వారికి ఆమె సూచించారు. రగ్గులతోపాటు బిస్కెట్స్, బ్రెడ్ లు అందజేశారు. ఆమె జన్మదిన సందర్భంగా నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో భాగం గా కొమరగిరిపట్నం లో 100 మందికి రగ్గులు పంపిణీ నిర్వహించారు. బండారు రంగా ప్రసాద్ ఫౌండేషన్ పేరుతో పలు సేవా కార్యక్రమాలు తన భర్త సత్య సహకారంతో నిర్వహిస్తున్నట్లు బండారు శ్రీదేవి తెలిపారు. రగ్గులు పంపిణీ చేసిన శ్రీదేవి కు వృద్ధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త భూపతి ప్రతిభ, స్థానిక పెద్దలు యాళ్ల సోమరాజు, పొలమూరి చంద్రరావు, భూపతి భాస్కర రావు, ఇంజేటి గణపతి, భూపతి జేజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాయవరంలో మండలస్థాయి ఉపాధ్యాయుల క్రీడా ఎంపికలు

## డివిజనల్ స్థాయి పోటీలకు పలువురు ఉపాధ్యాయుల ఎంపిక
## మండల విద్యాశాఖ అధికారి వై.సూర్యనారాయణ



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల స్థాయిలో నిర్వహించిన ఉపాధ్యాయ పోటీలలో మండలం నుండి పలువురు ఉపాధ్యాయులను డివిజన్ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేసినట్లు రాయవరం మండల విద్యాశాఖాధికారి వై.సూర్యనారాయణ తెలిపారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో శనివారం శ్రీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మహిళా ఉపాధ్యాయులకు త్రో బాల్, పురుష ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలను మండల స్థాయిలో నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయుల లో 16 మంది సభ్యులతో కూడిన జట్టును డివిజన్ స్థాయిలో జరిగే క్రికెట్ పోటీలకు ఎంపిక చేసినట్లు ఎంఈవో సూర్యనారాయణ వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా ఉండవల్లి రాంబాబు, డివైఈఓ రామ లక్ష్మణమూర్తి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దేవి శెట్టి కోటేశ్వరరావు, హెచ్.ఎం శాంతి సునీత, ఉపాధ్యాయులు, తదితరులు హాజరయ్యారు.

వాజ్ పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం

# విజయవంతం చేయండి : నల్లా పవన్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** నవంబర్ 30 వ తేదీ ఆదివారం మండపేట పట్టణం లో బీజేపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ప్రధాని, జాతీయ రహదారుల అభివృద్ధి ప్రదాత, అంత్యోదయ పథక రూపకర్త, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమం జరగనుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర బి జె పి అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండపేటలో శనివారం విగ్రహావిష్కరణ కార్యక్రమం పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండపేట నియోజకవర్గం బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని ఆదివారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ చేతుల మీదుగా విగ్రహావిష్కరణ జరుగుతుందని తెలిపారు. ఈ విగ్రహావిష్కరణ అనంతరం తాపేశ్వరంలో సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, వాజ్పేయి అభిమానులు, మోడీ అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉండగా అనేక సంస్కరణలు చేయడం జరిగిందని, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు స్వర్ణ చతుర్భుజి హైవేల విస్తరణ, విద్యార్థుల కోసం స్వర్ణ శిక్ష అభియాన్ కార్యక్రమం ద్వారా పాఠశాలలను ఏర్పాటు చేయడం, గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ సడక్ యోజన కార్యక్రమాలు తీసుకు రావడం జరిగింది అలాగే కార్గిల్ యుద్ధంలో విజయం సాధించడం జరిగింది అని, అణు విజయం కూడా సాధించడం జరిగిందని అన్నారు. ఇలా ఎన్నో విజయాలు సాధించిన వాజ్పేయి ప్రజలు మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొనవలసిందిగా కోరారు.

# సాయిప్రియ సేవా సమితి 174వ వారం అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సాయిప్రియ సేవా సమితి ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం కేంద్రం పిఠాపురం పశువుల సంతలో అన్నదాతలైన రైతులకుగా నిరవధికంగా వారానికి ఒక రోజు చొప్పున శనివారం మధ్యాహ్నం పూట ఆంధ్రా అన్నపూర్ణ డొక్కా సీతమ్మ గుర్తుగా డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో నిర్వహిస్తున్న అన్నదానం ఈ శనివారంతో 174వ వారానికి చేరుకుంది. అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అన్న లోకోక్తి అనుసారం దేశానికి వెన్నెముకైన అన్నదాతకు పెట్టెడు అన్నం పెట్టి వారిని ఆదుకుంటే అదే మహా భాగ్యమని భావించిన కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ తలంచారు. గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ స్థానికంగా 2010 లో సాయిప్రియ సేవా సమితిని స్థాపించి, దానికి వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగుతూ శంఖవరం మండలం కత్తిపూడి కేంద్రంగా సాయిప్రియ సేవా సమితి ద్వారా వివిధ ప్రజాభివృద్ధి, సంక్షేమ, అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను 16 ఏళ్ళుగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం పేరుతో పిఠాపురం పట్టణంలో పశువుల సంత కేంద్రంగా రైతులు, పశువుల బేరగాళ్ళు, మధ్యవర్తులు, స్థానిక వివిధ ఆస్పత్రులకు వచ్చే దూర ప్రాంతాల రోగులకూ ప్రతీ శనివారం మధ్యాహ్నం అన్నదానాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. ఈ అన్నదానం ఈ శనివారంతో 174 వ వారానికి చేరుకుంది. దీనిని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో నిర్వహిస్తున్నారు. నేటి మధ్యాహ్నం రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రులకు వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 649 మందికి అన్నదానం చేశారు. ఆహార పదార్థాలు వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన కోలా నాని, సఖినాల లచ్చబాబు, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. తమ ఈ సేవలను పిఠాపురం పశువుల సంతకు వచ్చే రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియా సేవా సమితి ప్రధాన కార్యాలయం ఓ ప్రకటనలో కోరింది.

# రైతుల మేలు కోరేది కూటమి ప్రభుత్వమే...

### మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, వారి ప్రగతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని టీడీపీ కాకినాడ రూరల్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు, దేవు వెంకన్న స్పష్టం చేశారు. రైతన్నలకు అండగా నిలవడానికి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడానికి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'రైతన్నా... మీకోసం' కార్యక్రమం మండల కేంద్రమైన కరప గ్రామంలో శనివారం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా నులుకుర్తి వెంకటేశ్వరరావు స్వయంగా రైతుల వద్దకు వెళ్లి, వారి సమస్యలను ఆలకించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ముఖ్యంగా రైతు భరోసా, పంటల బీమా, రాయితీపై విత్తనాలు, ఎరువుల పంపిణీ, పంటల కొనుగోలుకు కల్పిస్తున్న మద్దతు ధర వంటి కీలక సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరంగా తెలియజేశారు. ప్రతి రైతు ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, సాగునీటి నిర్వహణ, పంటల మార్పిడి వంటి అంశాలపై అధికారుల సహకారంతో రైతులకు సరైన శిక్షణ అందించి, ఉత్తమ దిగుబడులు సాధించేలా ప్రోత్సహిస్తామని భరోసా ఇచ్చారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ, పథకాల అమలు తీరుపై సందేహాలను నివృత్తి చేశారు. రైతన్నలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, ప్రభుత్వ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కరెడ్ల విష్ణు, నున్న రాంబాబు, కోన వెంకటలక్ష్మి, నాని, అడప రామచంద్రరావు, దమ్ము నూకరాజుతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కారు దొంగతనంపై దర్యాప్తు ముమ్మరం

**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామలో పెద్ద వీధిలో ఉన్న నేతి భగవాన్ ఇంట్లో శనివారం తెల్లవారుజామున 12.00 నుండి 4 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గేటు తాళం పగలగొట్టి ఇంటి లోపలి ప్రవేశించి ల్యాప్ టాప్ మరియు హుండాయ్ వెన్యూ ఏపీ 39 కేబి 3736 నెంబర్ గల నీలి రంగు కారు దొంగిలించుకొని పోయినట్లు వచ్చిన ఫిర్యాదుపై సంఘటన స్థలాన్ని చేరుకుని గొల్లపాలెం పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 144/2025 గొల్లపాలెం పిఎస్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయటం జరుగుతుంది. దర్యాప్తు లో భాగంగా క్లూ టీం వారు నేర స్థలాన్ని సందర్శించి ఆధారాలను సేకరించి దర్యాప్తు ముమ్మరం చేస్తున్నట్లుగా. ఎస్సై మోహన కుమార్ తెలిపారు.

# మోడరన్ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించిన ఎంపీడీవో శ్రీనివాస్



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** నడకుదురు గ్రామంలో మండల పరిషత్ మోడల్ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారిని కేబి కృష్ణవేణి ఆధ్వర్యంలో ఎంపిడిఓ జె.శ్రీనివాస్ సందర్శించుట జరిగింది. గ్యారంటీ ఫౌండేషనల్ లిటరసీ న్యూమార్సీలో భాగంగా విద్యా అంశాలను పరిశీలించి తరగతులు వారీగా విద్యార్థుల సామార్థ్యాలను డైట్ విద్యార్థులు తమ ట్యాబ్‌ల ద్వారా ఎలా చెపుతున్నది పరిశీలించుట జరిగింది. విద్యార్థులు చదువు పట్ల మక్కువతో వుండాలని శ్రీనివాస్ పేర్కొన్నారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ కే.విజయలక్ష్మి తయారుచేసిన టిఎల్ ఎమ్ చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాకాడు వెంకటరమణ, రాంబాబు, దేవి పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి

# ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ

### పేదలకు తోడుగా నేనున్నా : జమాల్ ఖాన్



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు మండలం లోని పేగ పంచాయతీ నర్సంగపేట గ్రామంలో శుక్రవారం సాయంత్రం మడకం దూలయ్య ఇల్లు అగ్ని ప్రమాదానికి పూర్తిగా దగ్ధం కావడంతో నిలువ నీడ లేక రోజు కుటుంభం అంత రోడ్డున పడడంతో విషయాన్ని తెలుసుకున్న జెకేసి ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ బాధిత కుటుంబాన్ని పరమర్శించి శనివారం మడకం దూలయ్య కుటుంబానికి ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంటు రేకులు, ఇనుప పైపులు, ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయల నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. అదే గ్రామంలో సోడి శ్రీను తల్లి మృతి చెందిన కారణంగా ఖర్చుల నిమిత్తం కుటుంబానికి 5000/- రూపాయలు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సోడి శ్రీను,చిట్టిబాబు, రఘు, సత్యం, రఫీ, వ్యవసాయ కమిటీ సభ్యుడు సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### యండమూరులో రైతన్న మీకోసం కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం యండమూరి గ్రామంలో జరిగిన కార్యక్రమం వద్ద రాష్ట్రంలో రైతన్నను రాజుగా చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. శనివారం యండమూరులో 'రైతన్నా మీకోసం' కార్యక్రమం వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మారెళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రధానంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు ధరలు లాంటి ఐదు కీలక అంశాలను ప్రవేశపెట్టిందని, రైతులు ఇవి అనుసరిస్తే లాభదాయక వ్యవసాయం సాధ్యమని సూచించారు. వ్యవసాయంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా యంత్రాలు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐ సత్య కూటమి నాయకులు, మాజీ మంత్రులు చిక్కాల రామచంద్రరావు, పెంకే శ్రీనివాస్ బాబు, నూరుకుర్తి వెంకటేశ్వరరావు, కదలి ఈశ్వరి, రంభాల వెంకటేశ్వరరావు, భోగి రెడ్డి కొండబాబు, కరప మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్రగడ రమేష్, బండారు మురళి, భోగి రెడ్డి గంగాధర్, గూండా దుర్గాప్రసాద్, ఆచంట సూరిబాబు, నక్క బ్రహ్మాజీ, వెలుగుబంట్ల గంగాధర్ తదితర కూటమి నాయకులు రైతులు పాల్గొన్నారు.

### సాంస్కృతిక పునర్జీవముతోనే

# ఆదివాసి చట్టాలు రక్షించబడతాయి : ఆదివాసీ సంక్షేమ పరిషత్



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్లో రంపచోడవరం మండలం వేములకొండ పంచాయతీ పరిధిలో దార్ల వలస గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆ సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడి మురళి మాట్లాతూ.. సాంస్కృతిక పునర్జీవమ్మతోటే ఆదివాసుల అభివృద్ధి భారత రాజ్యాంగంలోఆదివాసులకు ఐదో షెడ్యూలు మినీ భారత రాజ్యాంగం అని దీనిని ఆదివాసులు వినియోగించుకొని చట్టాలను హక్కులను అవగాహన చేసుకుని పరిరక్షించాల్సిన బాధ్యత మనపైనే ఉందని ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లోనే ఆధిమ తెగలు చాలా ప్రత్యేకమైన అని వారు తమ సంస్కృతిలో అంతర్భాగంగా భూమిని, అడివి,నీళ్లు, నిప్పు,ఆకాశం ఏ విధంగా పూజించాలి అవి మానవాళికి భావితరాలకు ఏ విధంగా వినియోగించాలో భావితరాకులకు అందించాలో ఆదిమ తెగలల్లు మాత్రమే కనబడుతుందని వారికి భూమి ఎలా జీవించాలి తెలియపరుస్తుందని తమ పూర్వీకులు ఇచ్చిన జ్ఞానంతోటే వాటికి అనుగుణంగానే జీవిస్తారని అన్నారు. అంతేకాకుండా ఆదిమ తెగల పూజారులకు గౌరవవేతనం ఇవ్వాలి ఆదివాసులు తమ గ్రామాలలో పుట్టినప్పటినుంచి భూతల్లి గర్భంలో కలిసే వరకు చేసే కార్యక్రమాలు, అలానే ప్రకృతి కి సంబంధించిన పండగలైనా భూమి పండుగ పచ్చ పండగ తాడిచెట్ల పండగ మామిడి చెట్టు, ఇప్పచెట్టు పండగ కుటుంబ పండగలు తెగల యొక్క పండుగలు మానవులను అద్భుతమైన రీతిలో తీర్చిదిద్దడంలో ఆదివాసి పూజారులది( కోయ కొండ రెడ్డి నాయకుడు సవర,భగత కుయి కొందు మొదలైన ఇతర తెగలకు ) కీలకమైన ఘట్టాలని అన్నారు కావున ఆదిమ తెగల పూజారులకు గౌరవ వేతనం 10000 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు చేశారు. షెడ్యూల్ ప్రాంతాలలో ఆదిమ తెగలకు ఉద్యోగ భద్రత చట్టాన్ని తీసుకురావాలని పిలుపునిచ్చారు. షెడ్యూల్ ప్రాంతాలలోని ఆదిన తెగలు చాలా ఉన్నాయని వారి మాతృభాషలోనే బోధన జరగడం చాలా కీలకమని ఆదిమ తెగలలో విద్యార్థుల్లో సృజనాత్మకత వేగంగా అభివృద్ధి చెందుతుందని, అలానే షెడ్యూల్ ప్రాంతాలలోనే చదువుకున్న ఆదివాసీ యువతీ యువకులకు చదువుకున్న తర్వాత ఉద్యోగ కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకురావాలని సూచించారు.

**రంపచోడవరం రెవిన్యూ డివిజన్‌లో ఆదివాసీ రైతులకు కోతులు బెడదతగ్గించాలి**

రంపచోడవరం లో రెవిన్యూ డివిజన్లోని మండలా లలో మైదాన ప్రాంతాల నుంచి కోతుల్ని తీసుకొచ్చి అటవీ ప్రాంతాలలో వదిలిపెట్టడం వలన ఆదివాసి రైతులకు సాగు చేస్తున్న పంటలు మొక్కజొన్న వరి జొన్న ఇతర వాణిజ్య పంటలకు చాలా ఇబ్బందిగా ఉండటం వలన వారి ఆర్థిక పరిస్థితి చాలా దీనమైన పరిస్థితిలో ఉంది కాబట్టి ప్రభుత్వ అధికారులు దీని పైన దృష్టి సారించాలని సూచించారు అలానే అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసీ రైతులకు జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులు కల్పించాలని, కల్పించకపోవడం వలన రైతులు వారి కుటుంబాలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని డిమాండ్ చేశారు. పోలవరం(రంపచోడవరం) జిల్లాను ప్రకటించినందుకు ప్రభుత్వానికి ఆదివాసీ సమాజం నుంచి ప్రత్యేక షెడ్యూల్ తెగల యొక్క పీసా చట్టాన్ని గౌరవించి ఆదివాసి మనోభావాలను అనుగుణంగా భౌగోళిక పరిస్థితులు పరిపాలన సౌలభ్యం అనుగుణంగా కారం తమ్మన్న దొర జిల్లాగా నామకరణం చేయాలని ఆదివాసి సంఘాల మొరను ఆలకించి ఆదివాసులకు ప్రత్యేకమైన జిల్లాను ప్రకటించినందుకు కూటమి ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి డిప్యూటీ సీఎం కొనిదెల పవన్ కళ్యాణ్ గారికి, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష గారికి ఇతర ఎమ్మెల్యేలకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ తరపున ప్రత్యేకమైన ఆదివాసి ఉద్యమ అభినందనలు ఈ సమావేశంలో స్థానిక నాయకులు మడకం శ్రీను మడకం గణేష్, మడివి మహేష్ మడకం రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై ఎయూలో పరకాల ప్రశంగం



**ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశ్వం వాయిస్ న్యూస్ :** విలువలతో కూడిన రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని ప్రముఖ విద్యావేత్త, మాజీ ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భారత రాజ్యాంగంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం తయారీకి అంబేద్కర్ అవిరళ కృషి చేశారని అన్నారు. రాజ్యాంగ రచనకు సంబంధించిన మూలాలు 1919లో అంబేద్కర్ ఆరంభిచారని చెప్పారు. వైవిధ్యమైన భాషలు, మతాలు ఉన్న భారతావని ఏకం చేసింది రాజ్యాంగమేనని అన్నారు. భద్రత, భరోసా, న్యాయం లభిస్తాయనే నమ్మకాన్ని, ధీమాను రాజ్యాంగం ప్రజలకు అందించిందని చెప్పారు. భారతదేశ రాజ్యాంగం ఎంతో వైవిధ్యమైనదని చెప్పారు. ప్రపంచంలోని అనేక దేశాలు కులాలు, మతాలు, ప్రాంతాల ఆధారంగా నిర్మాణం జరిగాయని, భారతదేశం మాత్రం దీనికి విభిన్నంగా నిర్మాణం జరిగిందని దీనికి మూలం రాజ్యాంగం చెప్పారు. మతం ఆధారంగా దేశాన్ని నిర్మించాలని నాటి నాయకత్వం అనుకోలేదని అన్నారు. ప్రపంచలోని అనేక దేశాలు ఇతర దేశాల వాసన తమపై పడకుండా ఉండాలని భావించాయని, భారత్ ఎన్నడూ అలా భావించలేదని చెప్పారు. ఈ దేశంలో నివసించే ప్రతి ఒక్కరికి హక్కులు, సమాన అవకాశాలు అందించే విధంగా రాజ్యాంగాన్ని నిర్మించిన విధానం వివరించారు. సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించుకునే సామర్థ్యం యువత కలిగి ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని సంరక్షించుకునే బాధ్యతను కూడా యువత తీసుకోవాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని తానే రచించానని అంబేద్కర్ ఏనాడు చెప్పలేదని అదే ఆయన వ్యక్తిత్వం యొక్క గొప్పదనం అని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా ప్రతిపాదించిన వ్యక్తి మన తెలుగువారైన ఎన్.జి రంగా అని, ఈ విధంగా అంబేద్కర్ చైర్మన్ కావడానికి మన తెలుగు వ్యక్తి దోహదం అయ్యారని తెలిపారు. డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా అంబేద్కర్ ఉండాలని గాంధీజీ సైతం సూచించిన సందర్భాన్ని ఉదహరిస్తూ తన ప్రసంగాన్ని అందించారు. న్యాయవ్యవస్థ ఎలా ఉండాలో నిర్దేశించిన రాజ్యాంగం మనదని, దేశ భవిష్యత్తును నిర్దేశించే ఒక బలమైన డాక్యుమెంట్ గా భారత రాజ్యాంగం నిలుస్తుందని చెప్పారు. భారతీయుల చేత, భారతీయుల కోసం రచించబడిన గ్రంథంగా రాజ్యాంగమని చెప్పవచ్చునని అన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగంలో పొందుపరిచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభాతృత్వం దేశంలో ఏ విధంగా సాకారం చేశారు అనే అంశాలను సోదాహరణంగా వివరించారు. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి అతిథి పరకాల ప్రభాకర్ ను సత్కరించారు.

### సీఎం, డిప్యూటీ సీఎంలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన

# చింతూరు జనసేన నాయకులు

### పోలవరం జిల్లా ఏర్పడానికి కృషి చేసిన ఎమ్మెల్యే శిరీషదేవికి కృతజ్ఞతలు



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు మండలం జనసేన నాయకులు ప్రత్యేక పోలవరం జిల్లా ఏర్పడడంతో హర్షం వ్యక్తం చేశారు. చింతూరు కేంద్రంలో జరిగిన జనసేన కీలక నాయకుల సమావేసం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రంపచోడవరం ను జిల్లా కేంద్రంగా 12 మండలాలతో ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కోణిదల పవన్ కళ్యాణ్‌లకు గిరిజన ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని చెప్పారు. అలాగే ఈ ప్రక్రియలో ప్రముఖ పాత్ర పోషించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష కృషిని నాయకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు తీగల రవి, ప్రధాన కార్యదర్శులు బేడే సతీష్, కారం దుర్గరావు, సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, మండల నాయకురాలు మిడియం రమణమ్మ, మండల యూత్ నాయకులు మల్లిపూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### రంపచోడవరంకు ఆదివాసి జిల్లా పేరు పెట్టాలని

# డిమాండ్ చేసిన గొల్లపల్లి శివ బాబు

### వైకాపా రాష్ట్ర యువజన నాయకుడు



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలో రెండు రోజుల క్రితం కూటమి ప్రభుత్వం రంపచోడవరం ( పోలవరం ) జిల్లా ప్రకటించిన క్రమంలో పలువురు వైకాపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు కాని నాటి వై.కా.పా ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదివాసీల అంతా ఒక ప్రత్యేక జిల్లాగా ఉండాలని పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లా అని జిల్లాలు విభజన చేసినప్పుడు ప్రత్యేకమైన జిల్లాలుగా ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి ఆదివాసీల ఆత్మగౌరవం ఆదివాసీల కోసం పోరాడినటువంటి పోరాట యోధులు వారి యొక్క చరిత్ర సంస్కృతిని అనుసరించి పోలవరం జిల్లా అని కాకుండా ఆదివాసి జిల్లా అని పేరు పెట్టాలని గొల్లపల్లి శివ బాబు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

ఆదివారం, 30 నవంబర్ 2025
www.viswamvoice.com





# ప్రజల ఆరోగ్య సంరక్షణలో గ్రామీణ వైద్యుల కీలకపాత్ర

## పల్లెల్లో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండేది గ్రామీణ వైద్యులే.. : రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి





**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పల్లెల్లో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలకపాత్ర వహిస్తున్నది గ్రామీణ వైద్యులేనని,వీరి సేవలను ప్రభుత్వం వినియోగించు కునే విధంగా గ్రామీణ వైద్యుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తానని రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ పీఎంపీ,ఆర్ఎంపీ జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో శనివారం రాజానగరం జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ ఆవరణలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కేజీ గోవింద రెడ్డి అధ్యక్షతన ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల పాత్ర అనే అంశంపై ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్య సేవలందుతున్నాయంటే గ్రామీణ వైద్యుల వల్లనేనని,కనుక పీఎంపీలు,ఆర్ఎంపీలు ఎప్పటికప్పుడు అనుభవం గల వైద్యుల వద్ద వైద్య విధానాలు తెలుసుకుని మేలైన సేవలందించాలని కోరారు. జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు మాట్లాడుతూ అత్యవసర సమయాలలో బేసిక్ లైఫ్ సపోర్ట్ తో ప్రజల ప్రాణాలను కాపాడే గ్రామీణ వైద్యులే నిజమైన ప్రజా వైద్యులని అందుకు బేసిక్ లైఫ్ సపోర్ట్ పై పీఎంపీలు, ఆర్ఎంపీలు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ ఆంధ్రప్రదేశ్ పీఎంపీ, ఆర్ఎంపి జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు టీడీ జనార్ధన్ మాట్లాడుతూ పీఎంపీలు,ఆర్ఎంపీ లు లేని సమాజాన్ని ఊహించలేమని,గ్రామీణ వైద్యులంటే సమాజంలో గౌరవం,ప్రతిష్ఠ ఉండేలా ప్రజలతో మమేకమై మేలైన వైద్య సేవలందించాలని, ప్రతి గ్రామీణ వైద్యుడు తమ పరిధిలోనే సేవలందించాలని సూచించారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్న పీఎంపీ, ఆర్ఎంపీ లు సమాజంలో మీ వైద్య సేవల పట్ల మంచి పేరు వచ్చేలా సేవలందించాలని సూచించారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ పీఎంపీ, ఆర్ఎంపీలు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలలో పాల్గొని ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలను జాగృతం చేయాలని కోరారు. పల్లెల్లో పీఎంపీ ల సేవలను కొనియాడారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు పేదలపాలిట దైవాలని అతి తక్కువ ఖర్చుతో,ఎల్లప్పుడూ వైద్య సేవలందించే పీఎంపీ, ఆర్ఎంపీల సేవలు అభినందనీయమని అన్నారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సేవలను కొనియాడారు. ఈ ఆత్మీయ సమావేశానికి విచ్చేసినందుకు, ఇంతమంది గ్రామీణ వైద్యులను ఒకే వేదికపై చూడడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పీఎంపీ, ఆర్ఎంపీల సమస్యలను ఆరోగ్య శాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారు. తొలుత జీఎస్ఎల్ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ జి తరుణ్ తో పాటు వైద్య బృందం నూతన వైద్య విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసి గౌరవ సలహాదారు లంకదాసరి ప్రసాదరావు, జేఏసీ లీగల్ ఎడ్వైజర్ డాక్టర్ ఎన్ఎల్ రావు, రాష్ట్ర నాయకులు కంబాల బాబూరావు, రాజా సిద్దార్థ,వీబీటీ రాజు, జి ప్రసాద్, కే గణపతి రావు, ఎమ్ఎన్ రాజు, తోరాటి ప్రభాకరరావు, ఉమ్మడి జిల్లా కన్వీనర్లు,కో కన్వీనర్లు మహమ్మద్ రఫీ,బళ్ళా శ్రీనివాసరావు, లంక సత్యనారాయణ, కొమ్మ శ్రీనివాసరావు, ధన్యుని కోటిబాబు,మీర్జా మౌళాలీ,పి దేవానందం,కోన సత్యనారాయణ, బి నాగేశ్వరరావు, జి శోభన్ బాబు,రెడ్డి వెంకటేశ్వరరావు ఎస్కె ఇమామ్,ఎమ్డీ తానీషా, వజ్రపు వినోద్ కుమార్, నేరేళ్ళ సత్యనారాయణ,పి చిన్ని, ఏడుకొండలు, మల్నీడి వెంకటరాజు, కే నాగ మహేశ్వరరావు, కన్నాబత్తుల శ్రీనివాస్, టి సత్యానందం, ఎమ్వీవీ సత్యనారాయణలతో పాటు అధిక సంఖ్యలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# గొడ్డు కుటుంబానికి రెండు లక్షల ఎల్ఓసి అందజేసిన బత్తుల



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలం గాదరాడ గ్రామానికి చెందిన గొడ్డు శివరామకృష్ణ ఇటీవల అనారోగ్యం కారణంగా ఆయనకు శస్త్రచికిత్స నిమిత్తం బత్తుల సిఫార్సుల మేరకు రెండు లక్షల రూపాయలు ఎల్ఓసిని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదగా అందజేశారు. శనివారం పలు ఎన్డీఏ నాయకుల ఆధ్వర్యంలో గొడ్డు శివరామకృష్ణ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేసి, మెరుగైన వైద్యం చేయించుకుని త్వరగా కోలుకోవాలని వెంకటలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా గొడ్డు కుటుంబం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు అడ్డాల శ్రీను, అడపా వీరబాబు, యర్రంశెట్టి పోలా రావు, అడపా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 18 మంది డిప్యూటీ ఎంపీడీవోలు నియామకం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలో 18 మంది డిప్యూటీ ఎంపీడీవోలను నియమిస్తూ గురువారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఉత్తర్వులు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో తీసుకొస్తున్న సంస్కరణలో భాగంగా సచివాలయ పరిపాలనకు సంబంధించి కొత్తగా డిప్యూటీ ఎంపీడీవో (జీఎస్‌డబ్ల్యూఎస్)లను నియమించారు. గ్రామపంచాయతీలో ఎలాంటి కేసులు లేని సీనియర్ గ్రేడ్-1 కార్యదర్శులను, మండల పరిషత్‌లో పనిచేసే సీనియర్ అసిస్టెంట్ లకు పదోన్నతి ఇచ్చి డిప్యూటీ ఎంపిడివోలుగా అవకాశం ఇచ్చారు. ఈ 18 మందిలో 12 మంది ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లాలో ప్రస్తుతం పనిచేస్తున్న వారు కాగా మరో ఆరుగురు పశ్చిమగోదావరి జిల్లాకు చెందినవారు. జోన్ 2 పరిధిలో ఉన్న ఈ పద్దెనిమిది మందిని తూర్పుగోదావరి జిల్లాకు కేటాయిస్తూ పంచాయతీ రాజ్ కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో వారికి జిల్లా కలెక్టర్ మండలాలలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**మండల వారీగా డిప్యూటీ ఎంపీడీవోలు వీరే..**

1.గోపాలపురంఆర్ వి సత్యనారాయణ, 2.రంగంపేటుఎం శ్రీనివాస్, 3.నిడదవోలు టి.గోపాలకృష్ణ, 4.తాళ్లపూడి కేఎస్‌వివి వీరన్న, 5. నల్లజర్లు-కెవివి రాంబాబు, 6.కడియం- ఎస్ శ్యాంప్రసాద్, 7. కొవ్వూరుఎం ముత్యం, 8.గోకవరం.. వి శ్రీరామ్మూర్తి, 9.రాజానగరం.. సిహెచ్ దేవదాసు, 10.అనపర్తి.. సిహెచ్ శ్రీ శాస్త్రి, 11.సీతానగరం మల్లిడి వెంకటరెడ్డి, 12.బిక్కవోలువై. మునేశ్వరరావు, 13.కోరుకొండ.. గుణ్ణం ప్రసాదరావు, 14.దేవరపల్లి.. కాయల వి. సత్యనారాయణ, 15.రాజమహేంద్రవరం రూరల్.. దాసరి సూర్యనారాయణ, 16.చాగల్లు... పుల్లేటికుర్తి అచ్యుత రామకృష్ణ, 17.పెరవలి కొవ్వూరి శ్రీనివాస్ రెడ్డి, 18.ఉంగ్రాజవరంయ తాళ్లూరి శేషు నియామకం.

# పీరమల్ ఫైనాన్స్ ఆంధ్రప్రదేశ్‌లో విస్తరణ

## 28వ ఆర్థిక సంవత్సరం నాటికి మొత్తం రూ.1.5 లక్షల కోట్ల ఏయుఎం లక్ష్యం..



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** పీరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన విస్తరణను ప్రకటించింది. 2028 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.1.5 లక్షల కోట్ల ఏ యు ఎం కంపెనీ లక్ష్యం. కంపెనీ యొక్క గృహ రుణాలు మరియు ఎంఎస్ఎంఈ ఉత్పత్తుల కోసం రాష్ట్రం అత్యంత ముఖ్యమైన మార్కెట్‌గా కొనసాగుతోంది. 38,000 మందికి పైగా కస్టమర్లకు సేవలందిస్తున్న 30 బ్రాంచ్‌లు సహా రాష్ట్రవ్యాప్తంగా వైజాగ్, విజయవాడ, రాజమండ్రి, కర్నూలు వంటి నగరాల్లో విస్తరించిన 27 బ్రాంచ్‌ల నెట్‌వర్క్ ఈ లోన్ పోర్ట్‌ఫోలియోను సమర్థంగా నిర్వహిస్తోంది. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగంలో రుణాల కోసం డిమాండ్ మరింత బలంగా ఉంది. కంపెనీ తన ప్రధాన ప్రచార కార్యక్రమం "హమ్ కాగజ్ సే జ్యాదా నీయత్ దేఖ్తే హై (మేము పేపర్ కంటే ఎక్కువ మంచి ఉద్దేశం చూస్తాము)" తాజా దశను కూడా ఆవిష్కరించింది. భారత్ అంతటా కుటుంబాలు మరియు చిన్న వ్యాపారుల కోరికలు, ఎదగాలనే ఆశయాలను ప్రతిబింబించే మూడు కొత్త ఫిల్మ్‌లు ఇందులో భాగంగా ఉన్నాయి. పీరమల్ ఫైనాన్స్ రిటైల్ ఏ యు ఎం ఇప్పటికే రూ.75,000 కోట్లు దాటింది. ఇది నాలుగు సంవత్సరాల్లో మూడున్నర రెట్లు వృద్ధిని నమోదు చేసింది. 2026 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.1,00,000 కోట్లను దాటాలనే లక్ష్యంతో కంపెనీ ముందుకు సాగుతోంది. పండుగ కాలంలో రిటైల్ రుణ పంపిణీలు 45 శాతం పెరిగాయి. సబ్-అర్బన్ మార్కెట్ల నుండి గృహ, వ్యక్తిగత మరియు వ్యాపార రుణాల కోసం పెరిగిన డిమాండ్ వల్ల ఇది సాధ్యమైంది. ఎఫ్ వై 26 ప్రథమార్థంలో కూడా 32 శాతం వృద్ధిని నమోదు చేసింది. డిజిటల్ పరిష్కారాలు మరియు వ్యక్తిగత సేవల సమపాళ్ల సమ్మేళనమైన "హై-టెక్, హై-టచ్" మోడల్ ద్వారా కంపెనీ విస్తరణ కొనసాగుతోంది. జగదీష్ మల్లారెడ్డి సీఈవో రిటైల్ లెండింగ్, పీరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ మాట్లాడుతూ "భారతదేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఎన్‌బీఎఫ్‌సీలలో ఒకటిగా, మా రిటైల్ ఫ్రాంచైజీ విస్తృతంగా బలపడుతోంది. ఆంధ్రప్రదేశ్ వంటి మార్కెట్లలో విస్తృత అవకాశాలు కనిపిస్తున్నాయి. సెమీ-అర్బన్ మరియు కొత్తగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు మా వృద్ధిని నడిపిస్తున్నాయి. సాంప్రదాయ పేపర్‌వర్క్ లేని కస్టమర్లకూ సరళమైన, పారదర్శకమైన, నమ్మదగిన క్రెడిట్ పరిష్కారాలను అందించడం మా లక్ష్యం. మా హై-టెక్, హై-టచ్ మోడల్ ద్వారా కస్టమర్లతో మా అనుబంధం బలపడుతోంది. వారికి నిజంగా అవసరమైన సేవలను అందించడానికి ఇది దోహదపడుతోంది." అరవింద్ అయ్యర్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, పీరమల్ ఫైనాన్స్ లిమిటెడ్, మాట్లాడుతూ "ఈ కొత్త 'నీయత్ (మంచి ఉద్దేశం)' అధ్యాయం ద్వారా, మా బ్రాంచ్‌లలో ప్రతిరోజూ చూసే నిజ జీవిత కథలను ముందుకు తీసుకువస్తున్నాం. కుటుంబాలు, చిన్న వ్యాపారులు ౦ వీరంతా తమ జీవితాల్లో ముందుకు సాగాలనే గొప్ప ఆశయాలతో మమ్మల్ని సంప్రదిస్తుంటారు. వారి నిజాయితీ, ఆశలు, ఆత్మవిశ్వాసాన్ని ఈ కథలు ప్రతిబింబిస్తాయి. కస్టమర్లతో దాపరికం లేని సంభాషణ, వారి అవసరాల గురించిన అవగాహన, వారికి ముందడుగు వేయడంలో సహాయపడే పరిష్కారాలు అందించడం ౦ మా దృష్టిలో ఇది అత్యంత ముఖ్యమైనది." పీరమల్ ఫైనాన్స్ ఇటీవలే 2025 నవంబర్ 7న ఎన్ఎస్ఇ మరియు బీఎస్ఈలపై లిస్టింగ్ అయింది. దేశవ్యాప్తంగా 13,000 పిన్‌కోడ్‌లలో 517 బ్రాంచ్‌ల ద్వారా 428 నగరాల్లో 5.2 మిలియన్ కస్టమర్లకు సేవలు అందిస్తోంది. 2021 ఆర్థిక సంవత్సరంలో రూ. 49,000 కోట్లుగా ఉన్న కన్సాలిడేటెడ్ ఏ యూ ఎం, 2026 ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికం నాటికి రూ. 91,477 కోట్లకు పెరిగి దాదాపు రెట్టింపు అయింది. మొత్తం బిజినెస్ పోర్ట్ ఫోలియోలో రిటైల్ వాటా 82 శాతం కంటే ఎక్కువగా ఉంది. అండర్‌రైటింగ్, కలెక్షన్స్, కస్టమర్ అనుభవం వంటి విభాగాల్లో బలాన్ని పెంచేందుకు కంపెనీ 45కి పైగా ఏ.ఐ (కృత్రిమ మేధ) మోడళ్లను ఉపయోగిస్తోంది. అధికారిక క్రెడిట్ హిస్టరీ లేని కస్టమర్లకూ రుణాలు అందించేందుకు ఈ టెక్నాలజీ దోహద పడుతోంది.

# ట్రాఫిక్ నియమ, నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి...

## రాజమహేంద్రి కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం...






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శనివారం ఉదయం రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల ఆధ్వర్యంలో రత్నంపేటలో జరుగుతున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం మూడవ రోజు లో భాగంగా మోటివేషనల్ స్పీకర్స్ పి.పట్నాయక్ , రాము, వైకుంఠ రావు, ట్రాఫిక్ కానిస్టేబుల్ జి. రవికుమార్ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లకు ట్రాఫిక్ రూల్స్ మరియు రోడ్ సేఫ్టీ మీద అవగాహన చేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన మరియు రోడ్ సేఫ్టీ కి సంబంధించిన తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణం చేయడం వల్ల వారికే కాకుండా ఎదుటి వారు కూడా ప్రమాదాలు బారిన పడకుండా రక్షించుకోగలమని తెలిపారు. పట్నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే రోడ్లపైన ప్రయాణించేటప్పుడు నియమ నిబంధనలు తెలుసుకొని ద్విచక్ర వాహనాలు కానీ కారులు కానీ నడిపితే ఏ విధమైన ప్రమాదాలు జరగకుండా ఉంటాయని వాటిని కచ్చితంగా నేర్చుకుని పాటించాలని విద్యార్థులకు సూచించారు. రాము మాట్లాడుతూ ముఖ్యంగా యువకులు గాని, యువతులు గాని ద్విచక్ర వాహనం మీద ఇద్దరు కంటే ఎక్కువమంది ప్రయాణం చేయకూడదని, ముగ్గురు అసలు చేయకూడదని ఆ విధంగా ముగ్గురు ప్రయాణం చేస్తే దానివల్ల యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు పోవడానికి కూడా ఆస్కారం ఉందని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. వైకుంఠరావు మాట్లాడుతూ యువత ఈ మధ్యకాలంలో సెల్ ఫోన్లు మాట్లాడుతూ, వింటూ వాహనాలు నడపడం చూస్తున్నామని అలా నడపడం వల్ల వారికే కాకుండా రోడ్డుపై ప్రయాణించే వారికి కూడా ఇబ్బందులు ఎదురై ప్రమాదాలు జరుగుతున్నాయని ముఖ్యంగా యువత దీనిని గుర్తుపెట్టుకొని సెల్ఫోన్ మాట్లాడకుండా వాహనాలు నడపాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు వాహనాలు ఇచ్చినప్పుడు తగు జాగ్రత్తలు చెప్పి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్.పి.ఓ దంటు వీర వెంకట్రావు, మాజీ పీవో లక్ష్మీ ప్రవీణ, ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ మౌనిక,శాంతి,సురేష్, కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారం, హక్కుల కోసం పోరాడాలి




## పిడిఎస్‌యు జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను సమరశీల పోరాటాలతో త్రిప్పి కొట్టాలని పీడీఎస్ యు జాతీయ కన్వీనర్ ఎం. రామకృష్ణ పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరంలో రెండవ రోజు శనివారం నాడు జరుగుతున్న పీడీస్ యు 24వ రాష్ట్ర మహాసభలలో రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాల నుండి యూనివర్సిటీ వరకు విద్యార్థులు సమస్యలతో సతమతం అవుతున్నారని అన్నారు. పాలకులు మాటల్లోనే తప్ప ఆచరణలో విద్యార్థుల గోడు పట్టించు కోవడం లేదని విమర్శించారు. ప్రతి సంవత్సరం విద్యారంగానికి నిధులు కోత విధించడమే కాకుండా విద్యార్థులపై తీవ్ర భారాల్ని మోపుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యారంగంలో అశాస్త్రీయ భావాజాలాన్ని, మనువాద భావాజాలాన్ని చొప్పిస్తున్నారని, యూనివర్సిటీలను మతోన్మాద కేంద్రాలుగా మారుస్తూ ప్రగతి శీల శక్తులపై దాడి జరుగుతుందని అన్నారు. ఈ విధానాలను తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యిందని విమర్శించారు. పాఠశాల విద్యను 9 రకాల పాఠశాలలుగా మార్చి వేసి అగమ్యగోచరంగా మార్చివేసిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యకు ఫీజు రీయంబర్స్ మెంట్ ను దూరం చేసే 77వ జీ.ఓ ను ఎందుకు రద్దు చేయలేదని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ప్రశ్నించారు. యువగళం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయని ఎద్దేవా చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, హక్కుల కోసం పోరాడాలని రామకృష్ణ అన్నారు. ఈ మహాసభలో పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎన్. భాస్కర్ మాట్లాడుతూ పిడిఎస్యు రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని, విద్యార్థుల సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. రాష్ట్రంలో ఎస్సి, ఎస్ టి, బిసి సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు వర్ణనాతీతంగా ఉన్నాయని అన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత మహాసభ నుండి నేటి వరకు జరిగిన పిడిఎస్యు కార్యక్రమాల రాష్ట్ర ఉద్యమ నిర్మాణ సమీక్షను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. కిరణ్ కుమార్ ప్రవేశపెట్టారు. దీనిపై మహాసభ ప్రతినిధులు తీవ్రంగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మహాసభకు పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ, రాష్ట్ర ఉపాధ్యాక్షులు కే. భాను ప్రసాద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్దు, రాష్ట్ర కోశాధికారి రూపా శంకర్ అధ్యక్షత వహించారు. పిడిఎస్యు జాతీయ నాయకులు యు.గనిరాజు, రాష్ట్ర నాయకులు కె. నాగరాజు, శ్రీను, షాహిద్, సోము, దినేష్ తదితరులు పాల్గొన్నారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. భీమశంకర్, రాష్ట్ర నాయకులు జి. శ్రీను, కూర్మారావు, సుగ్గిరెడ్డి, ధర్మారెడ్డి, ఆదిరెడ్డి, నాగలక్ష్మి కళాకారుల బృందం విప్లవ గేయాలు ఆలపించడంతో పాటు కళాకారుల డ్యాన్సులతో సభికులను అలరించారు. "ఆజాది ఆజాది సాంగ్" కు అమ్మాయిలు చేసిన డ్యాన్సు ఆకట్టుకుంది . చివరగా లాల్ సలాం లాల్ సలాం పాటతో మహాసభలు విజయ వంతంగా ముగిశాయి.

# ఆదిత్యలో ట్రాఫిక్ రూల్స్, లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఉదయం ట్రాఫిక్ రూల్స్ గురించి హెల్మెట్ వాడకం గురించి అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఎన్.ఎస్.ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు పాల్గొన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ నబీ తన సమాజంలో జరుగుతున్న ప్రమాదాలను వివరించారు. అంతేకాకుండా అమాయకంగా,అత్యాశతో, సైబర్ నేర గాళ్ళ వలన మోసపోయి కోట్ల రూపాయలు పోగొట్టుకున్న వాళ్ళ చరిత్రలు చెప్పారు. మరో అంశం చిన్నపిల్లలు, వృద్ధులు అని కూడా చూడకుండా కొందరు దుర్మార్గులు చేసే అత్యాచారాలను ఏ విధంగా అరికట్టాలో, ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో, సవివరంగా బోధించారు. కొందరు మోసగాళ్ల పిల్లల మీద,యువతుల మీద, వయసు మళ్లిన స్త్రీల మీద అత్యాచారాలు చేస్తున్నారని, ప్రాణాలు కూడా తీస్తున్నారని తెలిపారు. ఇంట్లో నూ, ఇరుగుపొరుగు ఆడ పిల్లలకు మగవాళ్ళు చేయి వేస్తున్నప్పుడు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ అంతరం ఎలా ఉంటుందో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగించాలని తెలియజెప్పారు. ఎంతోమంది ఈ జాగ్రత్తలు తీసుకోని కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని, ఎవరికీ చెప్పుకోకుండా లైంగిక వేధింపుల వల్ల, ఆత్మహత్యల పాలావుతున్నారని, ప్రేమ పేరుతో మోసం చేసి, అశ్లీల ఫోటోలు తీసి వారిని బ్లాక్ మెయిల్ కు కొందరి దుర్మార్గులు గురి చేస్తున్నారని మహమ్మద్ నబీ వివరించడం జరిగింది. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వలన ఆ కుటుంబం యజమానిని కోల్పోయిన కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటుందో కళ్ళకు కట్టినట్లుగా వివరించారు. అంతేగాక యుక్త వయసు న కు వచ్చిన యువతీ యువకులు హెల్మెట్ లేకుండా, వాహనాలు వేగంగా నడిపి యాక్సిడెంట్లు పాల పడుతున్నట్లు జెప్పారు, లైసెన్స్ లేకుండా, ఒకే వాహనంపై ఐదారుగురు, అజాగ్రత్తగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వంటి చర్యల వలన ఎన్ని నష్టాలు జరుగుతూ ఉన్నాయో, నష్టపోయిన వారి జీవిత చరిత్రలు ఉదాహరణగా చెప్పి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ బాలగంగాధర్, టి. గోపికృష్ణ, వెంకటేష్ లు పాల్గొన్నారు. రాజమండ్రి ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్. పి.గంగిరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు పర్యవేక్షణలో డాక్టర్ బి హెచ్ వి రమాదేవి, పోలుకొండ సాయి, ఆకుల శిరీష సహకరించారు.

# ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలి

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా రెడ్ రిబ్బన్ క్లబ్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పోస్టర్ ప్రజెంటేషన్ రంగోలి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎమ్.శేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,ఎయిడ్స్ పై అవగాహన పెంపొందించడం, అపోహలను తొలగించడం, బాధితులకు సామాజిక మద్దతు తెలపడం లక్ష్యంగా యువత పనిచే యాలని పిలుపునిచ్చారు. ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో పోస్టర్ ప్రజెంటేషన్, ముగ్గుల పోటీలు, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ ఎమ్.నాగ మోహన్ రావు, ఎన్ఎస్ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.సాయికుమార్, జి.వెంకటరావు, జి.హారతి, బి.శ్రీనివాసరావు, ఆర్.మౌనిక, ఎస్.ఆనంద్, కె.లక్ష్మి ప్రసన్న కుమారి,ఆర్. కిరణ్మయి, కె.కీర్తి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.




# ఈ రెండు పనులు చేస్తేనే రోహిత్ శర్మకు 2027 ప్రపంచకప్‌లో ఛాన్స్! లేదంటే లేదు..

నివేదికల ప్రకారం, బిసిసిఐ ఇద్దరూ తమ ఫిట్‌నెస్ మరియు ఫామ్‌పై పని చేయాలని మరియు ప్రపంచ కప్‌లో ఆడటం గురించి ఎటువంటి ప్రకటనలు చేయకుండా ఉండాలని కోరింది. దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్‌ను కోల్పోయిన తర్వాత భారత క్రికెట్ జట్టు ఇప్పుడు వన్డే సిరీస్‌లోకి అడుగుపెడుతుంది. క్లీన్ స్వీప్ బాధను మర్చిపోవడం అభిమానులు కష్టమనిపించారు, కానీ రోహిత్ శర్మ మరియు విరాట్ కోహ్లీ తిరిగి రావడంతో వారు ఉత్సాహంగా ఉన్నారు. ఆస్ట్రేలియాలో వారి చివరి వన్డే నుండి ఈ జంట తమ ప్రదర్శనను కొనసాగిస్తారా అని అందరూ ఆలోచిస్తున్నారు. టెస్ట్‌లు, టి20ల నుండి రిటైర్ అయిన ఈ జంట 2027 వన్డే ప్రపంచ కప్ ఆడగలరా అనేది ఇంకా పెద్ద ప్రశ్న. నివేదికల ప్రకారం, బిసిసిఐ ఇద్దరూ తమ ఫిట్‌నెస్ మరియు ఫామ్‌పై పని చేయాలని మరియు ప్రపంచ కప్‌లో ఆడటం గురించి ఎటువంటి ప్రకటనలు చేయకుండా ఉండాలని కోరింది. భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్ ఇంకా ప్రారంభం కాలేదు. సిరీస్ ముగిసిన తర్వాత నిజమైన మలుపు వచ్చే అవకాశం



ఉంది. మూడు మ్యాచ్‌ల తర్వాత, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వేరే రకమైన సవాలును ఎదుర్కోవచ్చు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, మూడవ వన్డే తర్వాత బిసిసిఐ అహ్మదాబాద్‌లో సమావేశాన్ని ప్లాన్ చేస్తోంది. బోర్డు అధికారులు, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ హాజరవుతారు. ఈ సమావేశం 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని రోహిత్, కోహ్లీ కోసం ఒక రోడ్‌మ్యాప్‌ను రూపొందిస్తుంది. రోహిత్‌ను "తన ఫిట్‌నెస్ మరియు ప్రదర్శనపై మాత్రమే దృష్టి పెట్టాలని" మరియు "భవిష్యత్తు గురించి ఊహాగానాలకు ప్రతిస్పందించకుండా ఉండాలని" ఇప్పటికే చెప్పారని కూడా ఆ మూలం పేర్కొంది. మొదటి ఎజెండా స్పష్టంగా ఉంది. "రోహిత్ మరియు కోహ్లీ వంటి పెద్ద ఆటగాళ్లకు అంచనాల గురించి స్పష్టత ఇవ్వడం చాలా ముఖ్యం. ప్రస్తుత నిర్వహణ వారి పాత్రను ఎలా చూస్తుందో వారికి చెప్పాలి. వారు అనిశ్చితిలో ఆడలేరు." రోహిత్‌ను "తన ఫిట్‌నెస్ మరియు ప్రదర్శనపై మాత్రమే దృష్టి పెట్టాలని" మరియు "భవిష్యత్తు గురించి ఊహాగానాలకు ప్రతిస్పందించకుండా ఉండాలని" ఇప్పటికే చెప్పారని కూడా ఆ మూలం పేర్కొంది. ఇప్పుడు రోహిత్, కోహ్లీ దాదాపు ఒకే ఫార్మాట్‌లో అంతర్జాతీయ ఆటగాళ్ళు కాబట్టి, ఇద్దరూ విరామం తర్వాత మాత్రమే జట్టులో చేరతారు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌ను వర్గాలు ఎత్తి చూపాయి. మూడవ మ్యాచ్‌లో ఇద్దరూ పరుగులు సాధించారని, కానీ సిరీస్ ఇప్పటికే ఓడిపోయిందని వారు నివేదించారు. మ్యాచ్ బౌలర్లచే నిర్ణయించబడింది మరియు మొదటి రెండు మ్యాచ్‌లలో ఇద్దరూ తుప్పుపట్టినట్లు కనిపించారు. బోర్డులోని హెచ్చరిక స్పష్టంగా ఉంది.

# ఒకరు ఫిట్.. మరొకరు ఫామ్‌లోకి వస్తే చాలు..

## నితీశ్ రెడ్డి టీమిండియాలో కనిపించడు

మొదట టి20ల్లో అవకాశం రాగా.. అందులో రాణించాడు. ఆ వెంటనే ఆస్ట్రేలియా పర్యటన కోసం అతడిని ఎంపిక చేశారు. ఇక ఆస్ట్రేలియా పర్యటనలో నంబర్ 7లో ఆడుతూ ఆకట్టుకున్నాడు. చివరి టెస్టులో సెంచరీ కూడా చేశాడు. 2024లో జరిగిన ఐపీఎల్‌లో వైజాగ్ కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి సన్ రైజర్స్ హైదరాబాద్ తరఫున ప్రాతినిధ్యం వహించాడు. ఆ సీజన్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. దాంతో అతడికి వెంటనే టీమిండియా నుంచి పిలుపు వచ్చింది. మొదట టి20ల్లో అవకాశం రాగా.. అందులో రాణించాడు. ఆ వెంటనే ఆస్ట్రేలియా పర్యటన కోసం అతడిని ఎంపిక చేశారు. ఇక ఆస్ట్రేలియా పర్యటనలో నంబర్ 7లో ఆడుతూ ఆకట్టుకున్నాడు. చివరి టెస్టులో సెంచరీ కూడా చేశాడు. దాంతో టీమిండియా కపిల్ దేవ్ లాంటి ఆల్ రౌండర్ దొరికాడని అంతా అనుకున్నారు. అయితే ఆ తర్వాత నుంచి అతడి ఆట గాడి తప్పింది. వరుసగా గాయాల బారిన పడ్డాడు. ఇక ఈ ఏడాది జరిగిన ఐపీఎల్‌లోనూ రాణించలేదు. ప్రస్తుతం టీమిండియాకు ఆల్ ఫార్మాట్ ప్లేయర్‌గా ఉన్నాడు. అయితే సౌతాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్ అతడి కెరీర్‌కు డేంజర్ బెల్స్‌ను మోగించాయి. ప్రస్తుతానికి జట్టులో ఉన్నా.. ఆ ఇద్దరిలో ఒకరి ఫిట్ అయ్యి.. మరొకరు ఫామ్‌లోకి వస్తే నితీశ్ రెడ్డి ప్లేస్ గల్లంతవ్వడం ఖాయం. వాస్తవానికి నితీశ్ కుమార్ రెడ్డిని కేవలం టెస్టులకు మాత్రమే తీసుకున్నారు. అయితే హార్దిక్ పాండ్యా ఆసియా కప్‌లో గాయపడ్డాడు. అప్పటి నుంచి అతడు మళ్లీ మైదానంలో ఆడలేదు. దాంతో నితీశ్ కుమార్ రెడ్డికి వైట్ బాల్ క్రికెట్‌లోనూ టీమిండియా తరఫున ప్లేస్ దొరికింది. అయితే దానిని రెండు చేతులతో అతడు ఒడిసి పట్టలేకపోయాడు. ఆస్ట్రేలియాతో ఇటీవలె ముగిసిన పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆ విషయం స్పష్టమైంది. వన్డే సిరీస్‌లో పెద్దగా రాణించలేదు. అనంతరం గాయం కారణంగా తొలి మూడు టి20లకు దూరమయ్యాడు. చివరి రెండు టి20లకు ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు దక్కలేదు. ఇక సౌతాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు దక్కలేదు. అయితే రెండో టెస్టులో ఛాన్స్ వచ్చినా బ్యాట్,బంతితో అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. దాంతో అతడి సామర్థ్యంపై అనుమానాలు రేకత్తాయి. టీమ్ మేనేజ్‌మెంట్ కూడా అతడిని సరిగ్గా వినియోగించుకోలేదని క్రికెట్ పండితులు పేర్కొన్నారు. నాలుగో సీమర్‌గా ఉన్న నితీశ్ కుమార్ రెడ్డితో కేవలం 10 ఓవర్లు మాత్రమే వేయించారు. ఇక బ్యాట్‌తో తొలి ఇన్నింగ్స్‌లో 10 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో డకౌట్ అయ్యాడు. ప్రస్తుతానికి అయితే సౌతాఫ్రికాతో జరిగే వన్డే, టి20 సిరీస్‌లకు ఎంపికయ్యాడు. అయితే తుది జట్టులో చోటు దొరికేది అనుమానంగానే ఉంది. ఇక హార్దిక్ పాండ్యా ఫిట్ అయ్యి కమ్ బ్యాక్ చేస్తే నితీశ్ రెడ్డికి టి20, వన్డేల్లో చోటు ఉండదు. ఇక శార్దుల్ ఠాకూర్ రంజీల్లో ఫామ్‌లోకి వస్తే టెస్టుల్లో కూడా నితీశ్ రెడ్డి తన స్థానాన్ని కోల్పోయే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది జరిగే ఐపీఎల్ నితీశ్ కుమార్ రెడ్డికి అత్యంత కీలకం. అంతేకాకుండా ఈ మధ్య కాలంలో నితీశ్ కుమార్ రెడ్డి తరచూ గాయాల బారిన పడుతున్నాడు. ఆ విషయంలో కూడా జాగ్రత్త పడాలి. లేదంటే మరో హనుమ విహారీ లేదంటే శ్రీకర్ భరత్ మాదిరి నితీశ్ కుమార్ రెడ్డి టీమిండియా ప్రస్థానం మూన్నాళ్ల ముచ్చట అయ్యే అవకాశం ఉంది. సౌతాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌లో అవకాశం దొరికితే బ్యాట్, బంతితో చెలరేగాలి. ఫీల్డ్‌లో మనోడికి ఎటువంటి వంకలు పెట్టలేం. అయితే బ్యాట్, బంతితోనే ఈ మధ్య కాస్త ఇబ్బంది పడుతున్నాడు. రాణిస్తే జట్టులో ఉంటాడు.. లేదంటే వేటుకు గురవుతాడు.



# ధోని, కోహ్లీ దోస్త్ మేరా దోస్త్.. బైక్ కలెక్షన్‌ను ఎంజాయ్ చేసిన కింగ్



భారత మాజీ క్రికెట్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని, స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ మధ్య ఉన్న స్నేహం గురించి ప్రపంచానికి తెలుసు. దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌లో భారత జట్టు తొలి మ్యాచ్‌ను రాంచీలో ఆడనుంది. మ్యాచ్‌కు ముందు, ధోని జట్టు ఆటగాళ్లకు విందు ఇచ్చాడు. ఇక్కడ, విరాట్ కోహ్లీ ఆహారాన్ని ఆస్వాదించడమే కాకుండా, తన మాజీ కెప్టెన్ ధోనికి ఇష్టమైన బైక్‌ను తొక్కడం కూడా అనుభవించాడు. క్రికెట్ తర్వాత, మహేంద్ర సింగ్ ధోనికి ఇష్టమైనది బైక్‌లు మరియు కార్లు. అతని బైక్ మరియు కార్ల కలెక్షన్ ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. రాంచీలోని ధోని ఇంట్లో డిన్నర్ చేసిన తర్వాత, విరాట్ కోహ్లీ కార్లతో పాటు బైక్ కలెక్షన్‌ను చూడటానికి వెళ్ళాడు. అక్కడ, అతను మాజీ కెప్టెన్‌కు ఇష్టమైన మరియు పురాతనమైన యమహా ఆర్ఎక్స్ 100ను నడిపాడు మరియు దానిపై ఫోటో కూడా తీసుకున్నాడు.

### విరాట్ కోహ్లీ ధోని ఇంటికి వెళ్లారు

గురువారం రాత్రి విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ మరియు రుతురాజ్ గైక్వాడ్‌లతో కలిసి రాంచీలోని ఎంఎస్ ధోని ఇంటికి వచ్చారు. కోహ్లీ వేదిక వద్దకు వచ్చిన వెంటనే అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. సమావేశం తర్వాత, ధోని తన సొంత కారులో కోహ్లీని నడుపుతూ కనిపించాడు. భారత జట్టు మ్యాచ్ ఆడటానికి రాంచీకి వచ్చినప్పుడల్లా, ధోని తరచుగా మొత్తం జట్టును తన ఇంటికి ఆహ్వానిస్తాడు. గురువారం, కోహ్లీ, గైక్వాడ్ మరియు పంత్ మాత్రమే ధోని ఇంటికి వచ్చేవారు. కోహ్లీ గురించి మాట్లాడుతూ, ఈ నెలలో తన 37వ పుట్టినరోజును జరుపుకున్నాడు మరియు అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేలలో అంతర్జాతీయ క్రికెట్‌కు తిరిగి వచ్చాడు. మొదటి రెండు వన్డేలలో వరుసగా రెండు డకౌట్‌లకు ఔటైన తర్వాత, సిడ్నీలో జరిగిన చివరి మ్యాచ్‌లో కోహ్లీ అజేయంగా 74 పరుగులతో ఫామ్‌లోకి వచ్చాడు.




# రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ఫస్ట్ సింగిల్ ప్రోమో రిలీజ్..!




ఇప్పటికిప్పుడు ఒక్క సాలిడ్ హిట్టు పడితే కానీ రవన్న కెరీర్ ఒక గాడిలో పడదు. ధమాకాతో రూ.100 కోట్లు కొల్లగొట్టిన రవితేజ.. ఆ తర్వాత సోలో హీరోగా చేసిన 5 సినిమాల కలెక్షన్లు అన్నీ కలిపినా రూ.100 కోట్లు దాటలేదు. అంటే రవన్న కెరీర్ గ్రాఫ్ ఎంతలా పడిపోయిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అసలు రవితేజ సినిమా వస్తుందంటే.. 'అబ్బ ఏం వెళ్తాంలేరా, రెండు వారాలైతే ఓటీటీలోకి వచ్చేస్తుంది అప్పుడే చూద్దాంలే' అనే వరకు చాలా మంది వెళ్లిపోయారు. అంతలా రవన్న సినిమాలు బోర్ కొట్టేస్తున్నాయి. నిజానికి రవన్న కంబ్యాక్ కోసం ఒక్క ఆయన ఫ్యాన్స్ మాత్రమే కాదు.. యావత్ టాలీవుడ్ సినీ ప్రియులు ఎదురు చూస్తున్నారు. అంతలా తనపై జనాల్లో పాజిటీవిటీ ఉంటుంది. అసలు ఒకప్పుడు రవితేజ సినిమా రిలీజవుతుందంటే అందరూ ఫ్యాన్స్ హ్యాపీగా ఫీలయ్యేవారు. కానీ ఇప్పుడు ఆయన ఫ్యాన్స్ కూడా భయపడిపోతున్నారు. మళ్లీ డిజాస్టర్ అవుతుందేమో అని. 2022లో వచ్చిన ధమాకా రవితేజకు లాస్ట్ హిట్టు. ఆ తర్వాత ఆయన చేసిన సినిమాలన్నీ ఒకదానికి మించి మరొకటి అల్ట్రా డిజాస్టర్‌లు అవుతున్నాయి. ఇక ప్రస్తుతం రవితేజ గంపెడంత ఆశలు పెట్టుకున్న సినిమా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. నిజానికి ఈ సినిమా షూటింగ్ చడి చప్పుడు లేకుండా జరిగింది. గ్లింప్స్ అనౌన్స్ చేసే వరకు కూడా ఈ సినిమా ఒకటుందని జనాలకే తెలియనేలేదు. 20 రోజుల కిందట టైటిల్ గ్లింప్స్ రిలీజ్ కాస్త మంచి బజ్‌నే క్రియేట్ చేసుకున్నాడు. దానికి తోడు కిషోర్ తిరుమల డైరెక్షన్ అవడంతో కొద్దో గొప్పో మంచి ఎక్స్‌పెక్టేషన్స్ క్రియేట్ అయ్యాయి. ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా రిలీజ్ చేసేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. దాంతో మేకర్స్ బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్లు ప్రకటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి బెల్ల బెల్ల సాంగ్ ప్రోమోను రిలీజ్ చేశారు. ప్రోమో మాత్రం ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది. ట్యూన్ కూడా చాలా కొత్తగా ఉంది. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన ఈ సాంగ్‌ను రోహిణితో కలిసి నకాష్ అజీజ్ ఆలపించాడు. ఈ పాట ఫుల్ సాంగ్ డిసెంబర్ 1న ఉదయం 10 గంటలకు రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాను ఎస్ఎల్‌వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకు బాణీలు కడుతున్నారు. రవితేజకు 'ధమాకా' వంటి బ్లాక్‌బస్టర్‌కు సంగీతం అందించిన భీమ్స్, 'మాస్ జాతర' తర్వాత హ్యాట్రిక్ సినిమాగా ఈ ప్రాజెక్టుకు పనిచేయడం విశేషం. కిశోర్ తిరుమల మార్క్ సెన్సిబుల్ ఎమోషన్స్, వినోదం, రవితేజ మార్క్ ఎనర్జీ ఈ చిత్రంలో పుష్కలంగా ఉంటాయని యూనిట్ సభ్యులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. డింపుల్ హయతి, అషీకా హీరోయిన్‌లుగా నటిస్తున్నారు.

# స్లీవ్ లెస్ శారీలో అదరగొట్టిన అనసూయ..

## ఏం అందంరా బాబూ! కుర్రాళ్లు పిచ్చెక్కిపోతున్నారు

ఒకప్పుడు జస్ట్ టీవీ యాంకర్.. కానీ ఇప్పుడు టాలీవుడ్ లో చక్రం తిప్పుతోంది అనసూయ. పలు సినిమా ఆఫర్స్ తో బిజీబిజీగా ఉన్న ఈ లేడీ.. అవకాశం దొరికిన ప్రతిసారి సోషల్ మీడియాలో షేక్ చేసే పని పెట్టుకుంది. జబర్దస్త్ బ్యూటీగా తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని స్థానం సంపాదించింది యాంకర్ అనసూయ. టీవీ నటిగా కెరీర్ లో పీక్స్ లోకి వెళ్లిన తర్వాత సినిమాల్లో కూడా నటించి సత్తా చాటింది. దీంతో తెలుగు సినీ పరిశ్రమలో క్రమంగా అనసూయ ట్రెండ్ మొదలైంది. వెండితెరపై సందడి చేస్తూనే సోషల్ మీడియాలో రచ్చ చేస్తోంది అనసూయ. మోడ్రన్ డ్రెస్సుల్లో ఫోటో షూట్స్ షేర్ చేస్తూ కుర్రకారుకు మైకం తెప్పిస్తోంది. ఇందులో భాగంగానే తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని పిక్స్ వైరల్ అవుతున్నాయి. స్లీవ్ లెస్ జాకెట్ వేసి శారీలో అన్ని యాంగిల్స్ చూపించింది అనసూయ. ఈ పిక్స్ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో క్షణాల్లో వైరల్‌గా మారాయి. అనసూయ అందాలపై చెలరేగిపోయి కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు. అప్పుడెప్పుడో 18 ఏళ్ల కింద వచ్చిన ఎన్టీఆర్ నాగ సినిమా సమయంలోనే స్క్రీన్‌పై కనిపించింది అనసూయ.. ఆ తర్వాత కొన్నేళ్లకు న్యూస్ ప్రజెంటర్‌గా మారి.. ఆ తర్వాత జబర్దస్త్ యాంకర్‌గా అందరికీ కనెక్ట్ అయింది. జబర్దస్త్ భామగా యాంకర్ అనసూయకు సూపర్ పాపులారిటీ దక్కింది. ఈ వేదికపై హంగామా చేస్తూ ఫుల్ పాపులర్ అయింది. మెల్లగా వెండితెర వైపు పయనం మొదలుపెట్టి టీవీ షోస్ కి గుడ్ బై చెప్పేసింది అనసూయ. ప్రస్తుతం అనసూయ చేతిలో చాలా సినిమాలున్నాయి. అల్లు అర్జున్ పుష్ప- 2 సినిమాలో నటించి ఆకట్టుకుంది. దీంతో పాటు పలు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో నటిస్తోంది అనసూయ. ఈ జబర్దస్త్ భామ కాల్ షీట్స్ కోసం దర్శకనిర్మాతలు క్యూ కడుతున్నారు. ఇటీవల పెదకాపు1 అనే సినిమాలో కీలక పాత్రలో నటించింది. మంచి అంచనాల నడుమ వచ్చిన ఈ సినిమా ఏమాత్రం ఆకట్టుకోలేకపోయింది. అలాగే ఆమె ప్రేమ విమానం అనే మరో మూవీలో నటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాలో తన నటన అద్భుతంగా ఉందని తెలంగాణ మాండలికం ఓన్ చేసుకుని చక్కగా నటించిందనే టాక్ వచ్చింది. ఇండస్ట్రీలోని ఓ స్టార్ హీరో తనను కమిట్మెంట్ అడిగారని గతంలో ఓ సారి చెప్పింది అనసూయ. అందుకు తాను ఒప్పుకోలేదని, నో చెప్పానని తెలిపింది. ఓ స్టార్ దర్శకుడు కూడా ఇలాగే కమిట్మెంట్ ఇస్తే అవకాశం ఇస్తానని చెప్పడంతో రిజెక్ట్ చేశానని చెప్పుకొచ్చింది. అలా తనకు కొంతమేర సినిమా అవకాశాలు తగ్గాయని తెలిపింది అనసూయ.



VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com